ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త
సోమవారం 27, మే 2024
16 పేజీలు

# ప్రతి ఏటా లక్ష కోట్ల దిగుమతులు

- రైతుల అవగాహన సదస్సులో మంత్రి తుమ్మల



2వ పేజీలో...



# నేడు ఎమ్మెల్సీ.. పోలింగ్

పట్టభద్రులు ఎవరికి పట్టం కడతారో...!

ఈ ఎన్నికల్లో పురుష ఓటర్లే కీలకం

రంగంలో 52మంది అభ్యర్థులు

హోరాహోరీగా తలపడుతున్న ప్రధాన పార్టీలు

ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి: శాసనమండలి పట్టభద్రుల ఎన్నికల తుది సమరం నేడు జరగనుంది. పట్టభద్రులు ఎవరికి పట్టం కడతారో నేడు వేసే ఓట్లను బట్టి తేలనుంది. సాధారణ ఎన్నికల్లో మహిళా ఓట్లు కీలకంగా ఉంటాయి... కానీ పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పురుషుల ఓట్లు కీలకంగా ఉన్నాయి. నియోజవర్గ వ్యాప్తంగా ఓటర్ల సంఖ్యను పరిశీలిస్తే మహిళల కంటే పురుష ఓటర్లు 1లక్ష2వేల544అదనంగా ఉన్నారు. అందుకే ఈ ఎన్నికల్లో పురుష ఓటర్లే గెలుపుని నిర్ధారించనున్నారు. ఇక ప్రధాన పార్టీల అభ్యర్థులు ఈ ఎన్నికల్లో సాధారణ ఎన్నికల మాదిరిగా హోరాహోరీగా తలపడుతున్నారు.

ఖమ్మం, వరంగల్, నల్గొండ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ నేడు జరగనుంది. పోలింగ్ సోమవారం ఉదయం 8గంటల నుంచి ప్రారంభమై సాయంత్రం 4గంటల వరకు కొనసాగనుంది. ఇది వరకు ఈ స్థానం నుంచి గెలిచిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి రాజీనామాతో ప్రస్తుత ఉప ఎన్నిక జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ శాసనమండలి నియోజకవర్గ పరిధిలో మొత్తం 4లక్షల63వేల839 ఓట్లు ఉన్నాయి.

2వ పేజీలో...

# ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల అలజడి

బంద్ నేపథ్యంలో చెదురుమొదురు సంఘటనలు

బీజాపూర్‌లో సెల్ టవర్ పేల్చివేత

పూసుగుప్ప - వద్దిపేటలో ప్రధాన రహదారిపై చెట్లు నరికివేత

చర్ల, ప్రభాతవార్త : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన ఆపరేషన్ కగార్‌లో భాగంగా దండకారణ్యంలోని ఆదివాసీలపై హెలికాప్టర్ దాడులు, డ్రోన్ దాడులు భారీ ఎత్తున చేపట్టిన కూంబింగ్‌కు వ్యతిరేకంగా అమాయక ఆదివాసీలపై భద్రతా బలగాలు జరుపుతున్న కాల్పులను నిరసిస్తూ ఆదివారం మావోయిస్టులు ఛత్తీస్ఘడ్ బంద్ పిలుపునిచ్చారు. మావోయిస్టులు బంద్ నేపథ్యంలో అక్కడక్కడ అలజడులు సృష్టించారు. బీజాపూర్ జిల్లాలోని కదూల్‌నాగర్ పోలీసు స్టేషన్ పరిధిలో అడెడ్ ప్రాంతంలో ఉన్న సెల్ టవర్‌ను దగ్ధం చేయడమే కాకుండా పక్కనున్న జనరేటర్‌ను సైతం తగలబెట్టి పోలీసులకు సవాల్ విసిరారు. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దు చర్ల మండలంలోని వద్దిపేట - పూసుగుప్ప ప్రధాన రహదారిలో ఉన్న రోటంత వాగుకు ఇరువైపులా శనివారం రాత్రి భారీ ఎత్తున చెట్లను నరికి పడేశారు.



9వ పేజీలో...

# కారుణ్య మృతిపై న్యాయ విచారణ జరిపించాలి

-మృతికి డా.ఎస్.ఎల్.కాంతారావునే బాధ్యత వహించాలి

-మారుతీ నర్సింగ్ కాలేజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

-భద్రాద్రికొత్తగూడెం,అల్లూరి సీతారామరాజు డివిజన్ కార్యదర్శి ఆజాద్

2 లో..


# సీఎం రేవంత్‌రెడ్డి సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

-మావోయిస్టు సింగరేణి కోల్‌బెల్ట్ కమిటీ కార్యదర్శి ప్రభాత్



కొత్తగూడెం, ప్రభాతవార్త : గత ప్రభుత్వాలు సింగరేణి కార్మికులను ద్రోహం తలపెట్టి, కార్మికుల జీవితాలలో చెలగాటం ఆడుతూ కార్మికుల జీవిత భద్రత లేకుండా చేశారని, లాభాల కోసం సింగరేణి యాజమాన్యం బొగ్గు ఉత్పత్తి పెంచడానికి శ్రద్ధ చూపుతూ కార్మికుల మనుగడపై శ్రద్ధ పెట్టకుండా నిర్లక్ష్యం చేసిందని, దీంతో కార్మికుల సింగరేణి ప్రాంతంలో బీఆర్ఎస్ పార్టీకి పుట్టగతులు లేకుండా చేశారని సీపీఐ(మావోయిస్టు) సింగరేణి కోల్‌బెల్ట్ కమిటీ కార్యదర్శి ప్రభాత్ ఆదివారం పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు. నూతన ప్రభుత్వ సీఎం రేవంత్‌రెడ్డి సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని లేదంటే గత ప్రభుత్వాల మాదిరిగానే మీరు కూడా సింగరేణి

2 లో..

# నేడు ఎమ్మెల్సీ పోలింగ్

(మొదటి పేజీ తరువాయి..)

ఇందులో అత్యధికంగా పురుషుల ఓట్లు రెండు లక్షల ఎనబై ఎనిమిది వేల 159ఉండగా, మహిళల ఓట్లు 1లక్ష 75వేల 645 ఉన్నాయి. కాగా వీరంతా నేడు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో 22వేల 590 పురుష ఓటర్లు ఉండగా, మహిళ ఓటర్లు 17వేల 518మంది ఉన్నారు. మొత్తం 40వేల106 ఓట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో ఉండగా ఖమ్మం జిల్లా పరిధిలో 50వేల 676 మంది పురుష ఓటర్లు ఉండగా, మహిళా ఓటర్లు 33వేల 199 మంది ఉన్నారు. మొత్తం ఖమ్మం జిల్లా పరిధిలో 83వేల 8వందల 79 మంది ఓటర్లు నేడు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. కాగా మిగిలిన ఓటర్లు ఉమ్మడి నల్గొండ, ఉమ్మడి వరంగల్ జిల్లాల పరిధిలో ఉన్న జిల్లాలో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

– హోరాహోరీగా తలపడుతున్న ప్రధాన పార్టీలు –

ఈ ఎన్నికల్లో స్వతంత్ర్య అభ్యర్థులతో కలిపి మొత్తం 52 మంది అభ్యర్దులు రంగంలో ఉండగా, ప్రధాన పార్టీలకు చెందిన ముగ్గురు అభ్యర్దులు హోరాహోరీగా తలపడుతున్నారు. వారిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న రంగంలో ఉండగా, బీఆర్ఎస్ పార్టీ తరపున ఏనుగుల రాకేష్‌రెడ్డి రంగంలో ఉన్నారు. కాగా బిజేపి తరపున గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి రంగంలో ఉన్నారు. ఈ ముగ్గురు అభ్యర్థుల పక్షాన పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారం జరిగింది. ప్రధానంగా కాంగ్రెస్ బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం సాధారణ ఎన్నికలను తలపించేలా ఓటర్లకు తాయాలాలు కూడా పంపిణీ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి కిందిస్థాయి నాయకుల వరకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు కనిపించింది. దాదాపు ప్రచారం అంత స్థాయిలో జరిగింది. అదే విధంగా బీఆర్ఎస్ అభ్యర్థి విజయం కోసం కూడా కేటిఆర్ నేతృత్వంలో మాజీ మంత్రి హరీష్‌రావుతో సహా అనేకమంది మాజీ మంత్రులు, మాజీశాసన సభ్యులు, రాజ్యసభ సభ్యులు మాజీ ఎంపీ ఇలా నేతల ప్రచారం హోరెత్తింది. బిజేపి తరపున కూడా ఆ పార్టీ రాష్ట్ర అగ్రనేతల్లో ఒకరు ఈటల రాజేందర్ ఖమ్మంజిల్లాలో విస్తృతంగా పర్యటించి ప్రచారం చేశారు. మిగతా నాయకులుకూడా తమ పరిధిలో విస్తృత ప్రచారం నిర్వహించారు. కాగా నేడు విద్యావంతులు ఎవరిని గెలిపించబోతున్నారో వేచి చూడాలి.

# సీఎం రేవంత్‌రెడ్డి సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి..)

కార్మికులకు ద్రోహం తలపెడితే మూల్యం చెల్లించుకోకతప్పదని వ్యాఖ్యానించారు. అదేవిధంగా ఆ లేఖ ద్వారా పలు డిమాండ్‌లను విడుదల చేశారు. సింగరేణిని ప్రైవేటీకరించకుండా చర్యలు చేపట్టాలని, తెలంగాణలోని బొగ్గు బ్లాక్‌ల ప్రైవేటీకరణను రద్దు చేయాలని, సింగరేణి సంస్థలకే అప్పగించాలని, సింగరేణి తెలంగాణ ప్రజల హక్కు అని, సింగరేణికి ప్రభుత్వ విద్యుత్ సంస్థల నుంచి రావాల్సిన రూ.25వేల కోట్లు వెంటనే వసూలు చేసి సింగరేణి ప్రాంత అభివృద్ధికి ఖర్చు చేయాలని, ఓపెన్ కాస్టులను రద్దు చేసి భూగర్భ గనులను ప్రోత్సహించాలని, కాంట్రాక్ట్ సిస్టం రద్దు చేసి, సింగరేణి యాజమాన్యమే కార్మికులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎంప్లాయ్‌మెంట్‌ను పునరుద్దరించాలని, వారసత్వ ఉద్యోగాలను వెంటనే ఇవ్వాలని, వాసరత్వ ఉద్యోగులను బిడ్డలకు, కొడుకులకు ఇవ్వాలని, కారుణ్యం నియామకలలో అవినీతిని అరికట్టాలని, బీఆర్ఎస్ ప్రభుత్వం నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం వరకు అవినీతియే ఉందని, సింగరేణి క్వార్టర్స్‌ను నిర్మించి కార్మికులకు కేటాయించాలని, పాత వాటిని మరమ్మత్తులు చేయాలని ఆ లేఖలో పేర్కొన్నారు. కాంట్రాక్టు కార్మికులను, ఔట్ సోర్సింగ్ కార్మికులను, క్యాజ్‌వల్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, రూ.25లక్షల హెల్త్‌కార్డు ఇవ్వాలని, 2004 చర్చల కాలంలో వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి హయాంలో డిస్మిస్ కార్మికులను కొద్ది మందిని తీసుకోవడం జరిగిందని ఆ తరువాత హెలిక్యాప్టర్ ప్రమాదంలో ముఖ్యమంత్రి మరణించడంతో ఆ ప్రక్రియ నిలివేశారని, ఆ ప్రక్రియను మళ్ళీ కొనసాగిస్తూ డిస్మిస్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని వ్యాఖ్యానించారు. కార్మికులకు సొంత ఇంటి పథకం కింద 350 గజాల స్థలం, రూ.25లక్షల వడ్డీ లేని రుణం, ఇన్కంటాక్స్ రద్దు చేయాలని, తదితర డిమాండ్‌లను చేశారు. ఓపెన్ కాస్టులతో సింగరేణి ప్రాంతం వల్లకాడుగా మారుతూ సంఘటిత రంగాన్ని తగ్గిస్తూ భూగర్భ గనులు మూతపడడంతో కార్మికులు వలస పోతున్నారని, ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే ఆపివేసి, ఓపెన్ కాస్టులను రద్దు చేసి, భూగర్భ గనులను తవ్వడంతో పాటు నియమకాలను పెంచి, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాల లాగానే మీ ప్రభుత్వం చేస్తే మూల్యం చెల్లించుకోకతప్పదని ఆ లేఖలో పేర్కొన్నారు.

# కారుణ్య మృతిపై న్యాయ విచారణ జరిపించాలి

**-మృతికి డా.ఎస్.ఎల్.కాంతారావునే బాధ్యత వహించాలి**

**-మారుతీ నర్సింగ్ కాలేజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి**

**-భద్రాద్రికొత్తగూడెం,అల్లూరి సీతారామరాజు డివిజన్ కార్యదర్శి ఆజాద్**

చర్ల, ప్రభాతవార్త :

మారుతీ నర్సింగ్ కాలేజీ విద్యార్థిని పడిగిపల్లి కారుణ్య మృతిపై న్యాయ విచారణ జరిపించి అందుకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మావోయిస్టు భద్రాద్రికొత్తగూడెం, అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ (బీకే -ఏఎస్ఆర్) కార్యదర్శి ఆజాద్ ఆదివారం పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు. కారుణ్య మృతికి పూర్తి బాధ్యత డా.ఎస్.ఎల్.కాంతారావునే వహించాలని, కాలేజీలో అసలు ఏం జరిగింది అన్న విషయాన్ని గోప్యంగా ఉంచి ఆడపిల్ల ప్రాణం తీసేందుకు కాలేజీ యాజమాన్యం పూర్తి బాధ్యత వహించాలన్నారు. కాలేజీలో చదువుతున్న విద్యార్థుల బలన్మరణాలు కొత్తేమి కాదని, గతంలో ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన అమన్ అనే విద్యార్థి ఇలాగే చనిపోయాడని, ఆ విద్యార్థి మరణానికి అనారోగ్యమే కారణమని, కుటుంబసభ్యులను బెదిరించి విషయం బయటకు రాకుండా చేశారన్నారు. దుమ్ముగూడెం మండలానికి చెందిన ఓ గిరిజన విద్యార్థిని కాలేజీలో జీఎన్ఎం చదువుతూ మరుసటి రోజే ఇంటికి వచ్చి ఆత్మహత్య చేసుకుని చనిపోయిందని, ఆ విద్యార్థి మరణానికి కారణాలు ఏంటో నేటికి తెలియదని ఆరోపించారు. మహబూబాబాద్‌కు చెందిన ఒక విద్యార్థి బీఎస్సీ నర్సింగ్ చదువుతూ ఇంటికి వెళ్ళి చెట్టుకు ఉరి వేసుకుని చనిపోయారని, ఇలా పరోక్షంగా, ప్రత్యక్షంగా ఎందరో పేద విద్యార్థుల మృతికి కారణం అవుతుంది మారుతీ నర్సింగ్ కాలేజీ. వీటన్నింటికి కాలేజీ మేనేజ్‌మెంట్ అయిన డా.ఎస్.ఎల్.కాంతారావు పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. భద్రాచలం ఏజెన్సీలో గిరిజనులపై ఆధిపత్యం చేలాయిస్తూ అధికారులను, ప్రభుత్వాలను మేనేజ్ చేస్తూ నర్సింగ్ విద్యార్థుల పేరుతో వ్యాపారం చేస్తున్న



యాజమాన్యంపై ఇప్పటి వరకు ఎలాంటి కేసులు నమోదు కాకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుందని, ఇప్పటి వరకు జరిగినా విద్యార్థుల ఆత్మహత్యల వెనుక కారణాలు ఎంటో ప్రభుత్వం న్యాయ విచారణ జరిపించి నిజాలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. కాలేజీలో పిల్లలకు సరైన వసతులు, నాణ్యమైన విద్య భోజనం అందడం లేదని విద్యార్థి సంఘాలతో పాటు ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు, కులసంఘాలు ఆరోపిస్తున్నాయి. వారిని సామధానబేధదండోపాయాలతో ఈ ఆరోపణలను కొట్టి పారేస్తూ వ్యవస్థలను మానేజ్ చేయడం మారుతీ నర్సింగ్ కాలేజీ మేనేజ్‌మెంట్‌కు వెన్నతో పెట్టిన విద్యగా మారింది. కళాశాలలో చదువుతున్న విద్యార్థినిల నుంచి ఫీజులు కట్టించుకుని, అట్టి రశీదులు ఇవ్వకుండా కట్టిన ఫీజు కట్టలేదని అబద్దాలు ఆడుతూ తిరిగి డబ్బులు చెల్లించాలని తల్లిదండ్రుల నుంచి అనేకసార్లు ఆరోపణలు వచ్చాయన్నారు. పేద విద్యార్థుల పట్ల, తల్లిదండ్రుల పట్ల కాలేజీ యాజమాన్యం అమర్యాదగా ప్రవర్తిస్తూ ఇష్టానుసారంగా దుర్భాలాడుతున్నారని ఆరోపించారు. కాలేజీలో చదువు పూర్తి అయిన తరువాత సర్టిఫికేట్‌లు ఇవ్వడానికి రూ.5వేల నుంచి రూ.10వేల వరకు అక్రమ వసూలు చేస్తున్నారని, పేద విద్యార్థులు అట్టి డబ్బులు కట్టలేక మనస్థాపానికి గురైన సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. ప్రభుత్వం నిరుపేదల విద్యార్థులు చదువుకై స్కాలర్ షిప్‌లను మంజూరు చేస్తుంది. అట్టి స్కాలర్ షిప్‌లను కాలేజీ యాజమాన్యం తీసుకుని, ఫ్రీ విద్యను అందించాలి, కానీ మేనేజ్‌మెంట్ కోటా అంటూ ఒక్కో విద్యార్థి నుంచి రూ.20వేల నుంచి రూ.40వేల వరకు వసూలు చేస్తున్నారని అన్నారు. మారుతీ పారామెడికల్ సొసైటీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్, మారుతీ స్కూల్ ఆఫ్ నర్సింగ్, మారుతీ ఒకేషనల్ జూనియర్ కాలేజీ, ఎమ్మెస్సీ నర్సింగ్, పోస్టు బేసింగ్ నర్సింగ్, బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం నర్సింగ్, డీఎంఎల్‌టీ, జీఎం పీహెచ్‌సీ, ఎంపీహెచ్‌డబ్ల్యూ, ఎమ్మెల్టీ వంటి, వివిధ కోర్సులు ఒకే చోట సమూహంగా ఉంచడం సరైన విద్యప్రమాణాలేనా అని ప్రశ్నించారు. విద్యార్థుల విద్యాప్రమాణాలకు అనుగుణంగా సరైన వసతులు ఉన్నాయా ..? వసతులు లేకుంటే ఒకే సమూహంలో ఇన్ని కోర్సులకు అనుమతులు ఎలా ఇచ్చారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నర్సింగ్ విద్యార్థిని కారుణ్య మృతితో పాటు ఇదే కాలేజీలో విద్యనభ్యసిస్తూ మృతిచెందిన విద్యార్థుల పట్ల విచారణ జరిపించి అధిక ఫీజులు వసూలు చేస్తూ పేదల రక్తం తాగుతున్న డా.ఎస్.ఎల్ కాంతారావు ఆధ్వర్యంలో కొనసాగుతున్న నర్సింగ్ కాలేజీపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని లేదంటే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని భద్రాద్రికొత్తగూడెం, అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ కార్యదర్శి ఆజాద్ పేరిట పత్రికలకు పంపిన లేఖలో పేర్కొని ఉంది.

# ప్రతి ఏడాది లక్ష కోట్ల దిగుమతులు

**- "అంతర పంటలుగా కొకో వక్క జాజికాయ"**

**- ఏ ప్రభుత్వంలో ఉన్న రైతాంగం కోసం పనిచేస్తా**

**- పామాయిల్ సాగుతో దీర్ఘకాలిక లాభాలు**

**- రైతులు అవగాహన సదస్సులో మంత్రి తుమ్మల**

రఘునాథపాలెం,మే 26,ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం ఇంపోర్టు డ్యూటీ తగ్గించడం వల్ల దేశ వ్యాప్తంగా పామాయిల్ దిగుమతులు విలువ పెరిగిందని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్, చేనేత, జౌళి, శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాథపాలెం మండలం బాలపేటలో ఏర్పాటు చేసిన ఫామ్ ఆయిల్ రైతుల అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఏడాది లక్ష కోట్ల వరకు దిగుమతులు పెరిగాయని స్పష్టం చేశారు. పామాయిల్ సాగులో అంతర పంటలుగా కోకో వక్క,జాజికాయ సాగును ప్రోత్సహించాలని సూచించారు. ఈ పంటల వల్ల రైతాంగం అదనపు లాభాలు అర్జించి పెడతాయని పేర్కొన్నారు. పామాయిల్ సాగులో తెలంగాణ ఆంధ్రప్రదేశ్‌ను మించిందని సాగుకు అధిక అవకాశాలు మెరుగు పడుతున్నాయన్నారు. నా సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో ఏ ప్రభుత్వంలో ఉన్న రైతన్న కోసం పనిచేయడమే తన ముందున్న లక్ష్యం అన్నారు. పామాయిల్ సాగుతో రైతన్న రాజుగా మార్చాలని తన తపనని నాడు దివంగత ఎన్టీఆర్ పామాయిల్ తొలిమొక్క నాటారని వివరించారు. రాబోవు రోజుల్లో రైతులకు డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం కల్పిస్తామని పామాయిల్ తెలంగాణలో ప్రథమస్థానంలో ఉందన్నారు. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయడమే తన జీవిత ఆశయం అన్నారు. గోద్రెజ్ కంపెనీ ఆధ్వర్యంలో జరిగిన పామాయిల్ సదస్సులో రైతుసంఘం ప్రతినిధులు, మాజీ శాసన మండలి సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ, దొండపాటి రమేష్, గుత్తా వెంకటేశ్వరరావు, మరీదు జగన్, పోతినేని సుదర్శన్, నల్లమల వెంకటేశ్వరరావు, మానుకొండ రాధాకిషోర్, పామాలిన్ గోద్రెజ్ కంపెనీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలోచింపచేసిన ఆస్తికలు నాటిక

ఖమ్మం కల్చరల్, మే 26, ప్రభాతవార్త:





నగరంలో భక్తరామ దాసు కళాక్షేత్రం నందు నెలనెలా వెన్నెల 82వనెల కార్యక్రమంలో ఆదివారం ప్రదర్శించిన ఆస్తికలు నాటిక ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాళ్ల పాపారావు మాట్లాడుతూ ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నటువంటి కార్యనిర్వహకులను అభినందిస్తున్నానని వారి కృషిలో నా నుండి వారి కుటుంబం వైపు నుండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని వెల్లడించారు.ఆత్మీయ అతిథి బయన్నబాబు యూఎస్ఏ మాట్లాడుతూ డిజిటల్ మీడియా, సోషల్ మీడియా కళాకారులకు పెద్ద ఎత్తున అవకాశాలు కల్పిస్తున్న అంతరించిపోతున్న నాటక రంగ కళను మన ఖమ్మం ప్రేక్షకులు ఇంత మంచిగా ప్రోత్సహిస్తున్నందుకు నాకెంతో సంతోషాన్ని కలిగిస్తుందని దీనికి ప్రేక్షకుల ప్రోత్సాహకం, ఆదరిస్తున్న కళా పోషకుల ఔదార్యం, ఎంతో అభినందనీయమైందని కొనియాడారు. మా సంస్థ వైపు నుండి ప్రతి సంవత్సరం ఒక నెల కార్యక్రమాన్ని స్పాన్సర్ చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. మరో అతిథి హరినాథబాబు మాట్లాడుతూ కళాకారులను ప్రోత్సమించడమనేది ఈ సమాజం యొక్క బాధ్యత అని కళాకారులు ఈ సమాజంలోని అనేక భిన్నమైన అంశాలను వివిధ రూపాలుగా మన ముందుంచేటటువంటి సరస్వతీ పుత్రులని వారిని ఆదరించటం మనందరి బాధ్యతని అందుకు నా వంతు సహాయం నేను చేస్తానని వెల్లడించారు. సభా కార్యక్రమానికి ముందు రాయల్ డాన్స్ ఆకాడమీ మాస్టర్ సంతోష్‌రెడ్డి ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యాలయం విద్యార్థినిలు ప్రదర్శించినటు వంటి కూచిపూడి నృత్యాలు ప్రేక్షకులను అబ్బురపర్చాయి. స్థానిక కళాకారులు ఆలపించిన సినీ సంగీత గీతాలు ఆలరించాయి. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, కృష్ణప్రసాద్, బద్రినాథ్, వివేక్, సూర్య, కృష్ణ శ్రీలత, నిర్వహకులు అన్నాబత్తుల సుబ్రమణ్యకుమార్, జగన్మోహన్‌రావు, డాక్టర్ నాగబత్తిని రవి, వేముల సదానంద్, నామ లక్ష్మీనారాయణ, నందిగామ కృష్ణ, వ్యాఖ్యాత రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# అసత్య ఆరోపణలు ఆపాలని ఏఎస్పీకు వినతిపత్రం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:*

భద్రాచలం పట్టణంలోని మారుతి పారామెడికల్ అకాడమీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లో చదువుతున్న పగిడిపల్లి కారుణ్య తీవ్ర గాయాలతో ఈనెల 23న సాయంత్రం 7 గంటలకు మృతి చెందిందని, ఆమెకు భద్రాచలం ఏరియా ఆసుపత్రిలోని ఇన్‌టెన్సీవ్ కేర్(ఐసియు)లో అనుభవజ్ఞులైన సీనియర్ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందించగా, పరిస్థితి విషమించి వైద్యులు ఆమెను కాపాడలేక పోయారని, ఆమె మృతిలో కాలేజీ మేనేజ్మెంట్ నిర్లక్ష్యం లేదని తెలియజేస్తున్నామని మారుతి పారామెడికల్ అకాడమీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థిని పట్ల అన్ని జాగ్రత్తలు తీసుకొని అత్యవసర చికిత్స అందించిందని, వారి అమ్మాయి కారుణ్య క్రింద పడిపోవడం వలన చనిపోయిందని, కాలేజ్ యాజమాన్యం యొక్క నిర్లక్ష్యం లేదని సిద్దిక్ నగర్ వైరా మండలానికి చెందిన విద్యార్థిని కారుణ్య తల్లిదండ్రులు గురుమూర్తి-సునీత అధికారులకు తెలిపారని పత్రికా ప్రకటన సైతం విడుదల చేశారని, ప్రస్తుతం కేసు పోలీస్ డిపార్టుమెంట్ వారు అన్ని కోణాల నుండి విచారిస్తున్నందున.. సరైన ధృవీకరణ లేకుండా, కొన్ని సోషల్ ఆర్గనైజేషన్లు విద్యార్థిని మరణానికి సంబంధించి విస్తృతంగా నిరాధార, తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని, కారుణ్య మరణంపై అసత్యమైన, తప్పుడు ఆరోపణలు, నివేదికలను ప్రసారం చేయకుండా నియంత్రించాలని అసిస్టెంట్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ భద్రాచలం వారిని అభ్యర్థిస్తూ కలిసి వినతిపత్రం సమర్పించినట్లు మారుతీ నర్సింగ్ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.ఎల్. కాంతారావు, చైర్మన్ డాక్టర్ బి.సుబ్బరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పాకాల దుర్గా ప్రసాద్, డాక్టర్ ఎం.రామకృష్ణ, డాక్టర్ ఎం.వి.కోటిరెడ్డి, వై.సూర్యనారాయణ, డాక్టర్ జేవివి సుదర్శన్‌రావు, డాక్టర్ వి.జయభారతి, డాక్టర్ ఎ.మోహన్‌రావు, డాక్టర్ పి.రాజశేఖర్, ఎస్ఎన్‌వి రామారావు, డాక్టర్ సీతారామరాజు, చారుగుళ్ళ శ్రీనివాస్, పి.రమేష్, డాక్టర్ పుల్లయ్య, చావా లక్ష్మీనారాయణ, అడుసుమల్లి జగదీష్, డాక్టర్ సి.రాజేంద్ర ప్రసాద్, డాక్టర్ రమేష్ చంద్ర, డాక్టర్ సురేష్ కుమార్, డాక్టర్ పవన్ రెడ్డి, డాక్టర్ గీతా పావని, బాబు తదితరులు వెళ్ళి విన్నవించినట్లు పేర్కొన్నారు.

# కారు-ద్విచక్రవాహనం ఢీ

## -ఒకరు దుర్మరణం...

## ఒకరి పరిస్థితి విషమం

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

బంధువుల ఇంట్లో కర్మలకు వెళ్లి తిరిగి వస్తూ రోడ్డు ప్రమాదంలో ఒకరు మృత్యుఒడికి చేరగా మరొకరి పరిస్థితి విషమంగా మారిన సంఘటన భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం పినపాక పట్టీనగర్ గ్రామంలోని కిన్నెరసాని బ్రిడ్జి వద్ద ఆదివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పాల్వంచ మండలం గుడిపాడుకు చెందిన శెట్టిపల్లి నర్సింహారావు(18) తన స్నేహితుడు కణితి హర్షవర్ధన్‌తో కలిసి ద్విచక్రవాహనంపై గుడిపాడు



నుండి మండలంలోని కృష్ణసాగర్‌లో కర్మలకు ద్విచక్రవాహనంపై కృష్ణసాగర్ వెళుతున్న



క్రమంలో పినపాక పట్టీనగర్‌లోని కిన్నెరసాని



బ్రిడ్జికి చేరుకోగానే భద్రాచలం నుంచి పాలవంచ వైపు వస్తున్న కారు ఢీకొట్టింది. ఈ సంఘటనలో ద్విచక్రవాహనం నడుపుతున్న శెట్టిపల్లి నర్సింహారావు అక్కడికక్కడే దుర్మరణం పాలవ్వగా స్నేహితుడు హర్షవర్ధన్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన సమాచారం అందుకున్న బూర్గంపహాడ్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతికి గల కారణాలను తెలుసుకున్నారు. తీరవంగా గాయపడిన హర్షవర్ధన్‌ను స్థానికుల సహాయంతో పాల్వంచ ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం అక్కడి నుండి కొత్తగూడెం ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించినట్లు సమాచారం. ఈ మేరకు ఎస్సై



సుమన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పట్టాలు తప్పిన గూడ్స్ రైలు బోగీలు

### నిలిచిపోయిన పలు రైళ్లు..దాహార్తి, ఉక్కపోతతో ఇబ్బందులు పడిన ప్రయాణీకులు

### -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆధ్వర్యంలో ప్రయాణికులకు మంచినీళ్లు, ఆహారపదార్థాలు అందజేత

*మిర్యాలగూడ, మే 26 ప్రభాతవార్త :*

మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని దామరచర్ల మండలం విష్ణుపురం జంక్షన్ వద్ద ఆదివారం మధ్యాహ్నం గూడ్స్ రైలు బోగీలు పట్టాలు తప్పాయి. దీంతో ఆ మార్గంలో వెళ్లే జన్మభూమి, శబరి ఎక్స్‌ప్రెస్ సమీపంలోని స్టేషన్ల వద్ద నిలివేశారు. రైల్వే అధికారులు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని యుద్ధప్రాతిపదికన రైల్వే మార్గాన్ని మరమ్మతులు చేసే పనిలో నిమగ్నమయ్యాయి.. గంటల తరబడి నిలిచిపోయిన ప్యాసింజర్ రైళ్లలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సికింద్రాబాద్ నుండి గుంటూర్ వైపు వెళ్తున్న విష్ణుపురం రైల్వేస్టేషన్‌కు కూతవేట దూరంలోనే ఇంజన్ నుండి 4,5 నెంబర్ బోగీలు లూప్‌లైన్



నుండి మెయిల్‌లైన్‌కు చేరే క్రాసింగ్ వద్ద రెండు బోగీలు పక్కకు ఒరిగిపోయాయి. హఠాత్ సంఘటనతో అప్రమత్తమైన లోకో పైలట్ రైలును నిలిపివేశారు. దీంతో మరిన్ని బోగీలు పట్టాలు తప్పే ప్రమాదం తప్పింది. గూడ్స్ రైలు కావడంతో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించక పోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. రైల్వే



అధికారులు సిబ్బంది ఉన్నతాధికారులకు సమాచారం అందించి సంఘటన స్థలానికి చేరుకొని యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టారు. సికింద్రాబాద్ నుండి గుంటూరు వైపు వెళ్లే రైళ్ల రాకపోకలు అత్యధికంగా ఉంటాయి.

ప్రమాదం మధ్యాహ్నం పూట జరగడంతో అందరూ అప్రమత్తమయ్యారు. ఈ మార్గంలోనే ప్రయాణించే సికింద్రాబాద్ నుండి కేరళ వైపు వెళ్లే శబరి ఎక్స్‌ప్రెస్‌ను పల్నాడు జిల్లా పిడుగురాళ్ల వద్ద నిలిపివేశారు. మిగిలిన రైళ్లను వేర్వేరు స్టేషన్లలో నిలిపివేశారు. మధ్యాహ్నం నుండి రాత్రి వరకు రైళ్లు నిలిచిపోవడంతో ప్రయాణికులు మంచినీరు ఆహారం కోసం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు ఎండివేడిమి, ఉక్కపోతతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విష్ణుపురం వద్ద గూడ్స్ రైలు ప్రమా దం తో మిర్యాలగూడ రైల్వేస్టేషన్‌లో గంటల తర బడి నిలిచిపోయిన శబరి ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణి కులు ఆహారం, తాగునీరు లేక ఇబ్బందులు పడు తుండడంపై సమాచారం అందు కున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) స్టేషన్‌కు చేరుకొని ప్రయాణికులకు ఆహార పద్దార్థాలు, 3వేల వాటర్‌బాటిళ్లు, బిస్కెట్ ప్యాకిట్స్ అందజేశారు. మానవత్వంతో స్పందించిన ఎమ్మెల్యే పట్ల ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. రైల్వే మార్గాన్ని యుద్ధప్రాతిపదికన పునరుద్దరించి, ప్రయాణికులను వారి వారి గమ్యస్థానాలకు చేర్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్, పుట్టల శ్రీనివాస్, రాజశేఖర్‌రెడ్డి, కృపయ్య బిఎల్ఆర్ బ్రదర్స్ లున్నారు.

# నేరాలు-దారుణాలు

## కరెంట్ షాక్‌తో మహిళ మృతి

*కామేపల్లి, మే 26 ప్రభాతవార్త:*

కరెంట్ షాక్‌తో మహిళ మృతి చెందిన సంఘటన కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది.అందుకు సంబంధించిన వివరాలు స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి.ఇంటి చుట్టూ ప్రహారీ నిర్మాణం అనంతరం వాటర్ క్యూరింగ్ చేస్తుండగా ఇనుపరేకుకు విద్యుత్ సరఫరా కావడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది.గుర్తించిన చుట్టు ప్రక్కల వ్యక్తులు ఆమెను రక్షించే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది.మృతురాలికి కుమారుడు,కుమార్తె కలరు. ఆమె మృతితో గ్రామంలో విషాదం అలుముకుంది.ఆ మహిళ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## విద్యుదాఘతానికి గేదెలు మృతి



*చంద్రుగొండ, మే 26 - ప్రభాతవార్త:*


మండలంలోని తిప్పనపల్లి పంచాయతీ మహ్మద్‌నగర్ గ్రామానికి చెందిన మూడు పాడిగేదెలు ఆదివారం మృత్యువాతపడ్డాయి. వివరాలిలా ఉన్నాయి... మహ్మద్‌నగర్ గ్రామానికి చెందిన ఎస్‌కే ఖైరుల్లాకు చెందిన రెండు, కరీంకు చెందిన ఒక పాడి గేదె ఉదయం గ్రామం శివారులో మేతకు వెళ్లాయి. తెగిపడి ఉన్న విద్యుత్ తీగెలకు తగలడంతో గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. పాడి గేదెల విలువ రూ.2 లక్షల వరకు ఉంటుందని, ప్రభుత్వం తమకు పరిహారం ఇవ్వాలని బాధిత రైతులు కోరుతున్నారు.

## దాడికి పాల్పడిన ఘటనలో వ్యక్తిపై కేసు నమోదు

*పాల్వంచ క్రైం, మే 26 - ప్రభాతవార్త:*



మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో జరిగిన శుభకార్యానికి హాజరై తిరిగి వెళ్లే సమయంలో జరిగిన ఘర్షణలో లక్ష్మీదేవిపల్లి మండలం హమాలీకాలనీ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు చింతా రమేష్, కొంపెల్లి వీరయ్యలపై దాడి చేసి కొట్టారు. బీజేపీకి చెందిన రౌడీలు పథకం ప్రకారం దాడికి పాల్పడ్డారు. అదే ప్రాంతానికి సదరు బీజేపీ నేత తన మాట వినని ఎస్సీ,ఎస్టీలపై ఇలానేదాడులకు పాల్పడుతున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు. తీవ్ర గాయాలతో కిన్నెరసాని పోలీసులను బాధితుడు రమేష్ ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు రూరల్ పోలీసులు తెలిపారు.




# వైద్యసిబ్బంది సూచనలు పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోండి

-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్

భద్రాచలం ప్రభాతవార్త: ఆదివాసీ గిరిజన గ్రామాల్లో వైద్య సిబ్బంది ఇంటింటికి సందర్శించి గిరిజన ప్రజలకు ఇచ్చే సలహాలు, సూచనలు పాటించి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివాసీ గిరిజన కుటుంబాలలో ఉన్న పెద్ద వయసు నుంచి చిన్న పిల్లల వరకు ఎవరికైనా మగరు, బీపీ ఉన్నట్లయితే ఆశ వర్కర్, ఏఎన్ఎం సహాయంతో వారి పేర్లు నమోదు చేయించుకుని ప్రభుత్వం ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఇచ్చు మందులను క్రమం తప్పకుండా వేసుకోవాలని అన్నారు. జ్వరం వచ్చినట్లయితే వైద్య సిబ్బంది వద్ద రక్త పరీక్ష చేయించుకుని వైద్యుల సలహా మేరకు మలేరియా ఇతరత్రా జబ్బులకు ప్రభుత్వం అందించు మందులను తప్పనిసరిగా వేసుకోవాలని, వైద్య సిబ్బంది ద్వారా దీర్ఘకాలిక వ్యాధులైన క్యాన్సర్ మిగతా జబ్బుల కోసం ఈ సంజీవని ద్వారా స్పెషలిస్ట్ డాక్టర్ల సలహా మేరకు మందులు వాడాలని అన్నారు. గ్రామాల్లోని గిరిజన గ్రామాలలో గిరిజన కుటుంబాలలోని సభ్యులకు నాలుగు వారాలకు మించి దగ్గు, బరువు తగ్గడం, ఛాతిలో నొప్పి, తరచుగా జ్వరం వస్తున్నట్లయితే కళ్లపరీక్ష చేసి క్షయ అని నిర్ధారణ అయితే ప్రభుత్వం అందించే పూర్తి చికిత్స పొందాలని, మరల కల్ల పరీక్ష చేసి క్షయ వ్యాధిలేదని నిర్ధారణ అయినట్లయితే ఆపివేయాలని, చిన్నపిల్లలకు క్షయ లక్షణాలున్న వైద్యులకు సంప్రదించి మందులు వాడవలెనని, ప్రజలకు ఒంటిపై రాగి రంగు మచ్చలు ఉన్నట్లయితే వైద్యులకు సంప్రదించి లెప్రసి నిర్ధారణ అయితే ప్రభుత్వం అందించే ఉచిత మందులు తప్పనిసరిగా వాడి వ్యాధిని నిర్మూలించుకోవాలని ఆయన అన్నారు.



## విజేతలకు బహుమతుల ప్రధానం

-ప్రథమ స్థానంలో నిలిచిన చిన్నబండిరేవు క్రికెట్ జట్టు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని లచ్చిగూడెం గ్రామంలో గ్రామ ఉద్యోగుల సంఘం, ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో గత 26 రోజులుగా నిర్వహిస్తున్న మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఆదివారం ముగిసాయి. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో కొత్తపల్లి వర్సెస్ చిన్నబండిరేవు జట్ల మధ్య హోరాహోరీగా జరిగింది. మొదటి బ్యాటింగ్ చేసిన కొత్తపల్లి జట్టు పది ఓవర్లకు 70 పరుగులు చేయగా ... తరువాత బ్యాటింగ్ చేసిన చిన్నబండిరేవు జట్టు 9.3 ఓవర్లలలో లక్ష్యాన్ని చేధించి టోర్నమెంట్ విజేతగా నిలిచింది. అనంతరం జరిగిన బహుమతి ప్రధానంలో చిన్నబండిరేవు టీంకు రూ.25వేల నగదు, ట్రోఫీ, ద్వితీయ బహుమతి, కొత్తపల్లి టీంకు రూ.15వేలు ట్రోఫీను అందించారు. ఈ కార్యక్రమంలో లచ్చిగూడెం ఉద్యోగుల సంఘం నాయకులు చెంచయ్య, వీరస్వామి, బాబురావు, వీరమ్మ, రోషమ్మ, రంజిత్, సుభద్ర, రవి, శ్రీను, క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కమిటీ లచ్చిగూడెం ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పలువురు గ్రామపెద్దలు క్రీడాకారులు పాల్గొన్నారు.

## పర్ణశాల రామయ్యను దర్శించుకున్న జిల్లా ఇంచార్జ్ జడ్జీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలోని శ్రీసీతారామచంద్రస్వామి వారిని భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ జడ్జీ ఎం.శ్రీనివాసరావు ఆదివారం కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. తొలుత ఆలయంలోని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పక్కనే ఉన్న పంచవటి కుటీరాన్ని తిలకించారు. సీతమ్మవారి నారచీరల ప్రదేశాన్ని సందర్శించి పర్ణశాల ప్రాశస్త్యాన్ని తెలుసుకున్నారు. వీరి వెంట దుమ్ముగూడెం ఎస్సై కేశవరావు, పలువురు ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మీ కోసం మేమున్నాం ఆధ్వర్యంలో అన్నదానం

చర్ల ప్రభాతవార్త:



మీకోసం మేమున్నాం టీం నిర్వహిస్తున్న వారంతపు ప్రతీ ఆదివారం అన్నదానం 131వ వారం కార్యక్రమంలో భాగంగా తాతయ్య నానమ్మ, తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వారి కుమారుడు తేగడ వాస్తవ్యులు ఎల్లమందల చక్రవర్తి, కుమార్తె ముత్యాల బబిత, కుటుంబ సభ్యులు పంపిన వితరణతో ఆదివారం మధ్యాహ్నం 12:30 గంటలకు చర్ల గాంధీబొమ్మ సెంటర్ వద్ద సుమారు 300 మందికి ఉచిత భోజనాలు పంపిణీ చేశారు. పేదవారికి ఈ విదంగా అన్నదనం చేయడం ఎంతో పుణ్యకార్యమని చైర్మన్ నీలి ప్రకాష్ తెలిపారు. అన్నదాల కుటుంబ సభ్యులతో పాటు, మీకోసం మేమున్నాం టీం సభ్యులు పాల్గొని తమ సేవలందించారు.

## విద్యుత్‌ఘాతానికి గురై 4 దుక్కిటెద్దులు మృతి

-బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని పాతబండారుగూడెం గ్రామానికి చెందిన నలుగురు రైతుల దుక్కిటెద్దులు విద్యుత్‌ఘాతానికి గురై మృతిచెందాయి. బండారుగూడెం గ్రామానికి చెందిన రైతులు కాక ఆదయ్య, పోతయ్య, అర్జయ్య, భద్రయ్య అనే రైతులకు చెందిన నాలుగు దుక్కిటెద్దులు శనివారం సాయంత్రం మేత కోసం గ్రామశివారులోకి వెళ్ళగా ... గత రెండు రోజులుగా సంబవించిన గాలి దుమారానికి విద్యుత్ వైర్లు కింద పడటంతో ఆ వైర్లకు దుక్కిటెద్దులు తగిలి విద్యుత్‌ఘాతానికి గురై మృతిచెందాయి. రైతులు తమ పశువులు ఇంటికి రాకపోవడంతో వాటిని వెతకసాగగా తూరుబాక గ్రామ సమీపంలోని బ్రిడ్జి వద్ద వైర్లకు తగిలి మృతిచెందినట్లు గుర్తించారు. సుమారు రూ.4లక్షలు విలువ చేసే ఎద్దులు మృతిచెందడంతో రైతులు కన్నీరు మున్నీరు అయ్యారు.

-రైతాంగాన్ని ఆదుకోవాలి

వ్యవసాయ ఆధారంగా ఎద్దులను పెంచుకుంటూ ఉపయోగించుకుంటున్న ఎద్దులు విద్యుత్ ఘాతానికి గురై మృతిచెందడంతో రైతులు ఆర్థికంగా దెబ్బ తిన్నారని, బాధిత రైతాంగాన్ని విద్యుత్ శాఖ అధికారులు ఆదుకోవాలని సీపీఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి తాటిపూడి రమేష్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. గత రెండు రోజులుగా విద్యుత్ వైర్లు కిందకు పడిపోయిన విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోని కారణంగా మూగజీవాలు ప్రాణాలు కోల్పోయాయని బాధిత రైతాంగానికి విద్యుత్ శాఖ అధికారులు ఆర్థిక సహాయాన్ని అందించాలని వారు డిమాండ్ చేశారు.

## విద్యుత్ ఘాతంతో గేదె మృతి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

సోంపల్లి గ్రామానికి చెందిన నడిపింటి రమేష్ అనే రైతుకు చెందిన గేదె విద్యుత్ ఘాతంతో మృతి చెందింది. నిరుపేద కుటుంబానికి చెందిన రమేష్ గేదె మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. గ్రామానికి సమీపంలో మేతకు శనివారం ఉదయం వెళ్లిన గేదె ఇంటికి తిరిగి రాకపోవడంతో గ్రామంలో వెతికాడు. తారస పడకపోవడంతో మరుసటి రోజు ఆదివారం వెతుకుతుండగా ఓ రైతు పొలం సమీపంలోని ట్రాన్స్ఫార్మర్ కింద విద్యుత్ ఘాతంతో మృతి చెందింది. గేదె విలువ సుమారు రూ.60వేలు ఉంటుందని రైతు తెలుపుతున్నారు. తనను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. గేదె మృతి విషయంపై విద్యుత్ శాఖ అధికారులు పరిశీలించారు.



## నకిలీ విత్తనాలపై అప్రమత్తంగా ఉండాలి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:




నకిలీ విత్తనాలపై అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ ఏడిఏ తాతారావు, మండల వ్యవసాయ శాఖ అధికారి ఆర్.శంకర్‌లు అన్నారు. సోంపల్లి రెవెన్యూ పరిధిలోని రైతులకు వివిధ అంశాలపై ఆదివారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ తాతారావు పాల్గొని మాట్లాడుతూ.. రైతులందరూ నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాలలో ఇంటింటికి తిరిగి ఎవరైనా గుడ్డ సంచులలో, నకిలీ లేబుల ఉన్న ప్యాకెట్లలో విత్తనాలు అమ్మినట్లయితే ఎట్టి పరిస్థితులలోనూ అటువంటి వారి వద్ద విత్తనాలు తీసుకోవద్దని, లైసెన్స్ కలిగిన అధికృత డీలర్ నుంచి మాత్రమే విత్తనాలను తీసుకోవాలని సూచించారు. పంట కాలం పూర్తయ్యే వరకు బిల్లును జాగ్రత్త పరచుకోవాలని తెలిపారు. అనంతరం మండల వ్యవసాయ శాఖ అధికారి ఆర్.శంకర్ మాట్లాడుతూ.. గ్రామాలలో ఎవరైనా అనుమతి లేకుండా విత్తనాలు అమ్ముతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే తమకు తెలియజేయాలని కోరారు. వేసవిలో లోతు దుక్కులు చేయడం వలన భూమి లోపల పొరల్లో ఉన్న పురుగుల యొక్క గుడ్లు లార్వాలను నవింపచేయొచ్చని తెలిపారు. అదేవిధంగా జనుము, జీలుగా, పిల్లి పెసర వంటి పచ్చిరొట్ట, పైర్ల వల్ల కలిగే ఉపయోగాలను రైతులకు వివరించారు. మట్టి పరీక్ష నమూనాలను ఏ విధంగా సేకరించాలని, మట్టి పరీక్ష ఫలితాల విశ్లేషణ గురించి తెలియజేశారు. అదేవిధంగా వరి పంట అవశేషాలను తగలబెట్టడం ద్వారా జరిగే అనర్థాలను గురించి రైతులకు వివరించారు. అనంతరం మండలంలోని లక్ష్మీపురం, సారపాక, బూర్గంపహాడ్‌లో గల విత్తనాల షాప్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ.. రైతులకు విత్తనాలు, ఎరువులు అమ్మినట్లయితే వారికి బిల్లులను ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రసాద్, రైతులు గాదె నర్సి రెడ్డి, దనుగూరి నాగేశ్వరరావు, బొరెం శ్రీనివాసరావు, చలకంటి సత్యం, పండగ చిట్టెయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కట్ట మైసమ్మ తల్లి వేడుకలు

-అంగరంగ రంగ వైభవంగా తృతీయ వార్షిక బోనాల జాతర

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండలంలోని సారపాక సుందరయ్య కాలనీలో కొలువై ఉన్నటువంటి శ్రీ కట్ట మైసమ్మ తల్లి తృతీయ సంవత్సర ఉత్సవాలు ఘనంగా ఆలయ కమిటీ వారు నిర్వహించారు. సుందరయ్య కాలనీ ఏర్పడక ముందునుండే కట్ట మైసమ్మ తల్లి ఇక్కడ కొలువై ఉందని, కట్ట మైసమ్మ తల్లి వల్లే సుందరయ్య కాలనీ ఎంతో అభివృద్ది చెందిందని, అందుకుగాను కట్ట మైసమ్మ తల్లి జాతరను సుందరయ్య కాలనీ వాసులు ఘనంగా నిర్వహిస్తున్నారని ఆలయ కమిటీ తెలియజేశారు. ఉదయం 10 గంటల నుండి ఘనంగా తాళమేళాలతో బోనాలను తీసుకొచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ.. అమ్మవారి కరుణ కటాక్షాల వల్లనే అందరూ సంతోషంగా ఉంటున్నామన్నారు. అమ్మవారు అందరికీ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు అందించాలని కోరుతున్నామన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మధ్యాహ్నం కట్ట మైసమ్మ తల్లి జాతరకు విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# అండర్‌బ్రిడ్జిలో నిలిచిన మురుగునీటి తొలగింపునకు చర్యలు



**మధిరరూరల్, మే 26, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని దెందుకూరు గ్రామంలో గత కొన్నిరోజులుగా అండర్‌బ్రిడ్జిలో మురుగునీరు నిల్చిపోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ అండర్ బ్రిడ్జి గూండా మాటూరు, మాటూరు, నిధానపురం వెళ్లేందుకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. స్పందించిన సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ సొంత ఖర్చుతో ఎక్స్‌కవేటర్‌తో అండర్‌బ్రిడ్జిలో నిలిచిన మురుగునీటి తొలగింపుకు చర్యలు చేపట్టారు. సమస్య పరిష్కారానికి కృషిచేసిన చైర్మన్ వెంకటకృష్ణ, మాజీ సర్పంచ్ కోట విజయశాంతిలకు గ్రామస్థులు, రైతులు కృతజ్ఞతలు తెలిపారు.



మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

# మండుటెండల్లో బతుకు పోరాటం

**-ఎర్రటి ఎండలో తాటిముంజలు విక్రయిస్తున్న మహిళలు**
**-తాటిముంజల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది**
**-తాటిముంజలు ఆరోగ్యానికి ఎంతో మేలు**



**మహబూబాబాద్,మే26,ప్రభాతవార్త**
గత నెల నుండి ఎండలు మండిపోతున్నా మండుటెండలను సైతం లెక్కచేయకుండా బుక్కెడు బువ్వ కోసం ప్రాణాన్ని పనంగా పెట్టి తాటిముంజలను విక్రయిస్తున్నారు. జిల్లాలోని చుట్టూప్రక్కల మండలాలు, గ్రామాల నుండి ప్రజలు ఉదయాన్నె తాటి ముంజలను తీసుకొచ్చి పట్టణంలోని అండర్‌బ్రిడ్జికి ఇరువైపులా విక్రయిస్తూ జీవనాన్ని గడుపుతున్నారు. చిరువ్యాపారులకు రోజుకు రూ.500 నుండి 1000దాకా వస్తాయని చెబుతున్నారు. ఎండలో వడగాలులతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి యెడాది ఇదే రీతిలో కేవలం మూడు నెలలు మాత్రమే ముంజలు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రభుత్వం ఆలోచించి ఈ మూడునెలలకు జిల్లాకేంద్రంలో చిన్నపాటి షెడ్డు నిర్మించి ఇవ్వాలని వారు కోరుతున్నారు.

**తాటిముంజలతో అనేక లాభాలు:**
తాటి ముంజలను తినడం వలన అనేక లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈ ముంజలు తినడం వలన కీళ్ల నొప్పులకు ఉపశమ నం లభిస్తుందన్నారు. చర్మం సురక్షితంగా ఉండడంతో పాటు మొటిమలు, మచ్చలు ఏర్పడవన్నారు. జీర్ణ సమస్యలు ఉన్నవారు ముంజలను తీసుకోవడం వలన సమస్య నుండి బయట పడొచ్చని నిపుణులు చెబుతున్నారు. వీటి వల్ల శరీరం చల్లగా మారి వేసవి తాపం నుండి బయటపడొచ్చని అంటున్నారు. తాటి ముంజల్లో ఫైబర్ పుష్కలంగా ఉండడంతో అది మలబద్ధకాన్ని తగ్గిస్తుంది.

## తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

**సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు**




**బోనకల్, మే 26, ప్రభాతవార్త**
ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓ టు వేసి గెలిపించాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు పిలుపునిచ్చారు. తీన్మార్ మల్లన్న గెలుపును కాంక్షిస్తూ మండలంలోని రాయన్నపేటలో ఆదివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూపట్టభద్రుల హక్కుల కోసం, నిరుద్యోగుల సమస్యలపై శాసన మండలిలో గొంతెత్తి మాట్లాడే మల్లన్నను గెలిపించాలని అన్నారు. పేదల, బడుగు, బలహీన వర్గాల కొరకు అనునిత్యం పోరాడుతున్న మల్లన్నను నిరుద్యోగుల ప్రతినిధిగా శాసన మండలికి పంపించాలన్నారు. భవిష్యత్ తరాల కోసం అఖండ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు, మండల నాయకులు బొమ్మినేని నాగేశ్వరరావు, బొమ్మినేని కొండలరావు, ఏలూరి పూర్ణచందర్‌రావు, తోటపల్లి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



**మధిరరూరల్, మే 26, ప్రభాతవార్త:**
మధిరకు చెందిన ప్రముఖ న్యాయవాది దేవరపల్లి సుబ్రహ్మణ్యం, సమత దంపతుల కుమార్తె సత్యహన్సు నూతన వస్త్ర అలంకరణ వేడుకల ఆదివారం జరిగింది. ఈ వేడుకలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సూరంశెట్టి నాగభూషణం, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, నాయకులు మిరియాల వెంకటరమణగుప్తా, రంగా హన్మంతరావు, చావా వేణు, కోటా వెంకటకృష్ణ, మల్లాది వాసు, పాటిబండ్ల సత్యంబాబు, కర్నాటి రామారావు, అద్దంకి రవికుమార్, నిడమానూరి వంశీకృష్ణ, దారా బాలరాజు, మొండితోక సుధాకర్, పులిబండ్ల చిట్టిబాబు, ఆవుల కిరణ్‌కుమార్, కర్లపూడి వాసు, చెరుకూరి నాగార్జున, కోట డేవిడ్, మోదుగు బాబు, గడ్డం ప్రశాంత్ పాల్గొన్నారు.

# పట్టభుద్రుల ప్రసన్నానికి...నేతల పాట్లు

**పరకాల-ప్రభాతవార్త:**
హోరాహోరీగా సాగిన పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికల ప్రచారానికి శనివారం సాయంత్రంతో బ్రేక్ పడింది.మైకులు మూగబోయాయి.వీధుల్లో నిశ్శబ్ద వాతావరణం నెలకొంది.సోమవారం ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలు జరగనున్నాయి.అభ్యర్థులు ప్రలోభాలకు తెరలేపారు.అన్ని అవకాశాలను వినియోగించుకుంటున్నారు.ఆయా ప్రాంతాల్లో జోరుగా నగదు పంపిణీ గుట్టుగా సాగిపోతోంది.పట్టభద్రుల శాసనమండలి స్థానం ఎవరికి దక్కుతుందనే సర్వత్రా ఆసక్తి నెలకొంది.ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రచారాలు నిర్వహించారు.రాజకీయ పార్టీల అభ్యర్థులు అటు స్వతంత్ర అభ్యర్థుల మధ్య పోటీ హోరాహోరీగా నడుస్తోంది.నిలిచిన వారంతా ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

**కూల్‌గా ఓట్లడుగుతున్నారు :** పట్టభద్రుల ఓటర్లకు రూ.500 నుంచి రూ.1000 పంపిణీ చేస్తున్నారు.సంబంధించిన పట్టభుద్రుల ఇంటింటికి పంపిణీ ఇప్పటికే పూర్తయింది.ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తూ..దండిగా పంచారు.గల్లీ రాజకీయం తెరపైకి వచ్చిన్నట్లుగా రసవత్తరంగా సాగుతుంది.పట్టభద్రులకు ఇంటింటికి వెళ్లి ఓటుకు రూ.500 నుంచి రూ.1000 పంచిపెట్టారు.ఉన్న నాయకులు భారీగా ఖర్చుపెడుతుంటే పార్టీ నుంచి నిధులు అందని అభ్యర్థుల్లో నిరుత్సాహం అలముకుంది.

# పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ఓటమి ఖాయం

**-సిపియం కేంద్రకమిటీ సభ్యులు నాగయ్య**




**మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మే26,ప్రభాతవార్త**
ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో దేశంలో బిజెపా ఓటమి ఖాయమని సిపియం కేంద్రకమిటీ సభ్యుడు జి.నాగయ్య అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో గునిగంటి రాజన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అవతార పురుషునిగా మోడిని దేవుడే భూమ్మీదకు పంపాడని మోడి, బిజెపి నేతలు గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. హిందువులను రెచ్చగొట్టి ఓట్లు దండుకునే ప్రయత్నం చేశారని అయినా ప్రజలు బిజెపిని నమ్మలేదని త్వరలో జరిగే ఓట్ల లెక్కింపులో తగిన గుణపాఠం చెప్పబోతున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో కమ్యూనిస్టులు బలమైన శక్తిగా ఎదిగే అవకాశం ఉందని దానికి ప్రజలు, మేధావులు, కమ్యూనిస్టులు బలపడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దానికి అనుగుణంగా ప్రజా సమస్యలపై ప్రతి సిపియం కార్యకర్త ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, ఆకుల రాజు, సూర్నపు సోమయ్య, అలువాల వీరన్న, సమ్మెట రాజమౌళి, బానోత్ సీతారాం, దుడ్డెల రామ్మూర్తి, కుర్ర మహేష్, మండ రాజన్న, కుంట ఉపేందర్, పాపారావు, మోహన్, హరినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీఎన్నికలకు సర్వం సిద్ధం

**తల్లాడ, మే 26, ప్రభాతవార్త**



ఎమ్మెల్సి ఎన్నికలకు సంబంధించి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలంలో 2686 మంది ఓటు హక్కును వినియోగించుకోనుండగా 3 బూత్‌లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విధుల్లో పాల్గొనే సిబ్బందికి 4 గంటలకు ముందే పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. రాత్రి ఎన్నికల సిబ్బందికి ఎంపిడిఓ యం. చంద్రమౌళి భోజన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి. రవికుమార్, ఎస్సై కొండలరావు, పీఓ షేక్ ఆషా, ఏన్కూరు మండల పరిషత్ సూపరెండెంట్ తుమ్మలపల్లి కృష్ణ, గిర్దావర్ యం. భాస్కర్, ఏపిఓ కోటయ్య, పంచాయితీ కార్యదర్శి జి. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలు ఒక్కరోజు అవిశ్రాంతంగా పనిచేయండి
### - డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



పాల్వంచ అర్బన్, మే 26 - ప్రభాతవార్త:
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ మిత్రపక్షాల అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కాంగ్రెస్ కార్యకర్తలు మరొక్కరోజు కష్టపడి అవిశ్రాంతంగా పనిచేయాలని డీసీఎంఎస్ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం స్థానిక పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో తీన్మార్ మల్లన్న టీం మహేష్ వర్మ, జగదీష్, మాజీ జెడ్పీటీసీ యర్రంరెడ్డి ముత్తయ్య, నూకల రంగారావు, కొండం వెంకన్న, ఎస్వీఆర్కే ఆచార్యులు, తుమ్మల శివారెడ్డి, జమ్ముల సీతారామిరెడ్డి పాల్గొన్నారు.

## మహిళల అభయహస్తం డబ్బులను తిరిగి ఇచ్చేయాలి




పాల్వంచ అర్బన్, మే 26 - ప్రభాతవార్త:
2008 సంవత్సరంలో 9 నెలల కాలంలో ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అభయహస్తం పేరుతో మహిళల దగ్గర వసూలు చేసిన డబ్బులను తిరిగి ఇచ్చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం పీవోడబ్ల్యూ మండల నాయకులు సోమ వినోద అన్నారు. మండలంలోని రెడ్డిగూడెంలో ఆదివారం జరిగిన మహిళల ముఖ్య కార్యకర్తల సమావేశంలో సోమ వినోద్ మాట్లాడుతూ... ఆనాడు 60 సంవత్సరాలు దాటిన వారికి ప్రతీ మహిళకు పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని చెప్పి ప్రతీ కుటుంబంలో మహిళలకు ఆసరాతో సంబంధం లేకుండా పెన్షన్ ఇస్తామని చెప్పి ఆనాడు పెన్షన్ పేరుతో వసూలు చేసిన అభయహస్తం డబ్బులను వడ్డీతో సహా తిరిగి చేయాలని ఆమె కోరారు. ఆనాడు అభయహస్తం పథకం కింద 36 లక్షల మంది మహిళలు దగ్గర రూ.1800 కోట్లు వసూలు చేశారని వడ్డీతో సహా తిరిగి ఇచ్చేయాలని కోరారు. ఈ సమావేశంలో కళింగ రెడ్డి, మల్లమ్మ, నాగమ్మ, బేగం, మణెమ్మ, ప్రమీల, వీరమ్మ, సుక్కమ్మ, లక్ష్మీ, స్వాతి, సరోజ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రం తనిఖీ చేసిన తహసీల్దార్



చండ్రుగొండ, మే 26 - ప్రభాతవార్త:
మండల కేంద్రం చండ్రుగొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని తహసీల్దార్ సంధ్యారాణి ఆదివారం పరిశీలించారు. కేంద్రంలోని సదుపాయాలను పరిశీలించారు. ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన డీఎస్పీ

జూలూరుపాడు, మే 26 - ప్రభాతవార్త:
సోమవారం ఉదయం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ సందర్శించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని సిబ్బందికి సూచించారు. పోలింగ్ కేంద్రాన్ని బందోబస్తును పరిశీలించారు.

## వినియోగదారులు తప్పనిసరిగా మీటర్ రీడింగ్ పరిశీలించాలి
### - జిల్లా తూనికలు, కొలతల అధికారి మనోహర్





కొత్తగూడెం, మే 26 - ప్రభాతవార్త:
వినియోగదారులు పెట్రోల్, డీజిల్ పోయించుకునేటప్పుడు తప్పనిసరిగా మీటర్ రీడింగ్ జీరో ఉందా లేదా పరిశీలించాలని జిల్లా తూనికలు, కొలతల అధికారి కే.మనోహర్ అన్నారు. ఆదివారం కొత్తగూడెం పట్టణంలోని పోస్టాఫీస్ సెంటర్లో ఉన్న పెట్రోల్ బంక్‌లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వాహనదారులు పెట్రోల్ లేదా డీజిల్ పోయించుకునేటప్పుడు మీటర్ రీడింగ్ జీరో ఉందా లేదా అన్నది సమగ్రంగా పరిశీలన చేయాలని తెలిపారు. ఆదివారం ఒక వాహనదారుడికి రీడింగ్ జీరో చేయకుండా పెట్రోల్ పోసినందున తక్కువ వచ్చినట్లు ఫిర్యాదు వచ్చిందని తనిఖీ చేసి పరిశీలించామని ఆయన పేర్కొన్నారు. తన పరిశీలనలో పెట్రోల్, డీజిల్ సక్రమంగానే జరుగుతున్నట్లు తేలిందని అన్నారు. కేవలం పెట్రోల్ పోసేటప్పుడు మీటర్ జీరో చేయకపోవడం వల్ల వినియోగదారుడికి తక్కువ పెట్రోల్ వచ్చిందని, అందువల్ల కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## పూర్వ విద్యార్థినుల ఆత్మీయ సమ్మేళనం



కొత్తగూడెం మున్సిపాలిటీ, మే 26 - ప్రభాతవార్త:
స్థానిక రామచంద్ర బాలికోన్నత పాఠశాలకు చెందిన 1998-1999 పదవ తరగతి బ్యాచ్‌కి చెందిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని సంబరంగా నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని పీఆర్



ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు 25 సంవత్సరాల నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ మరో మారు బాల్యంలోకి వెళ్లిపోయారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకొని గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. వీరికి విద్యాబుద్ధులు నేర్పిన అప్పటి ఉపాధ్యాయురాలు విజయకుమారి, శైలజ, భరతమాతలను సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థినులు సవిత, సౌజన్య, హేమ, సాకీర, శ్రీలత, సుధా, సంధ్యారాణి, ఉదయశ్రీలు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## అప్రెంటిస్ చేసిన వారితోనే ఉద్యోగాలు భర్తీ చేయాలి



కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 26 - ప్రభాతవార్త:
సింగరేణిలో ఫిట్టర్ ఎలక్ట్రీషన్ ఉద్యోగాలను ఓన్లీ ఐటీఐ చేసి అప్రెంటీస్ చేసిన వారితోనే ఉద్యోగాలు భర్తీ చేయాలని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఈ విధానం ఉందని, దీనిని సింగరేణిలో కూడా అమలు చేయాలని తెలంగాణ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీవిద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ అన్నారు. ఆదివారం హెడ్డాఫీస్ ఎదుట అభ్యర్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో రైల్వే, తదితర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగానికి తగ్గ క్వాలిఫికేషన్ ఉన్న వారు మాత్రమే అప్లై చేయాలని ఉన్నత చదువులు చదివి కిందిస్థాయి ఉద్యోగాలు చేస్తామంటే అనర్హులుగా ప్రకటిస్తున్నారని, ఓన్లీ ఐటీఐ చేసి అప్రెంటీస్ చేసిన వారు మాత్రమే ఎలక్ట్రీషన్ పిట్టర్ పోస్టులకు అర్హులని నోటిఫికేషన్‌లో ఖచ్చితంగా మెన్షన్ చేస్తున్నారని, అలా సింగరేణి ఎక్స్‌టర్నల్ నోటిఫికేషన్‌లో మెన్షన్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని, ఒకవేళ వారు ఉన్నతచదువులు చదివి సర్టిఫికెట్లు పెట్టపోయినా భవిష్యత్తులో సింగరేణి అలాంటి అభ్యర్థులపై చర్యలు ఉంటాయని ముందే నోటిఫికేషన్‌లో తెలియపర్చాలని అన్నారు.

## కొనసాగుతున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు
### - పుట్టా శంకరయ్యకు సన్మానం



పాల్వంచ రూరల్, మే 26 - ప్రభాతవార్త:
నూతనంగా ఎన్నిక కాబడిన ఉమ్మడి ఖమనమం జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఒలంపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పుట్ట శంకరయ్యను జిల్లా ఉపాధ్యాయ విద్యా సంఘం ద్వారా ఘనంగా సన్మానించారు. కిన్నెరాసిన క్రీడా పాఠశాలలో జరుగుతున్న శిక్షణా శిబిరంలో ఈ సన్మానం జరిగింది. సుధీర్ఘకాలం వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ ఐటీడీఏ భద్రాచలం క్రీడల అధికారిగా కూడా పనిచేశారు. కిన్నెరసాని క్రీడా పాఠశాల



పేరును ఆర్చరీ క్రీడతో అంతర్జాతీయ స్థాయిలో పరిచయం చేసి చాలా మంది విద్యార్థులు వివిధ శాఖల్లో ఉద్యోగాల్లో స్థిరపడేలా చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజనసంక్షేమశాఖ వ్యాయామ ఉపాధ్యాయ సంఘం బాధ్యులు బొల్లి గోపాలరావు, ఐటీడీఏ క్రీడల అధికారి భద్రాచలం జాయింట్ సెక్రటరీ కొమరం వెంకటనారాయణ, ఏఎస్ఓ దమ్మపేట, ఏఎస్ఓ భద్రాచలం సోయం నాగేశ్వరరావు, పీడీ కల్తీ వెంకటేశ్వర్లు, సున్నం రామారావు, యుగంధర్, పీఈటీ మదన్, వెంకటేశ్వర్లు, వీరభద్రం, కమలాపురం, బాబురావు, నాగమణి, గొల్లగూడెం, బావనమ్మ, క్రీడా శిక్షకులు పదం రాంబాబు, ఆర్చరీ కోచ్ గొంది మారప్ప, నాగరాజు, ప్రసాద్, వాసు, రవి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లిలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

*ఓటు హక్కును వినియోగించుకోనున్న 2071మంది ఓటర్లు- పోలింగ్ బూతులను పరిశీలించిన జడ్పీ సీఈవో వినోద్*

*కామేపల్లి, మే 26 ప్రభాతవార్త:*
కామేపల్లిలో సోమవారం నిర్వహించనున్న ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేసింది. మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా పకడ్బందీగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు. 293, 294 పోలింగ్ బూత్‌లను జడ్పీ సీఈవో వినోద్, తహశీల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జి. రవీందర్ పరిశీలించారు. చేపట్టిన ఏర్పాట్లను సైతం పరిశీలించారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో 2071మంది పట్టభద్రుల ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఉదయం 7గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది. ఇప్పటికే పోలింగ్ సిబ్బంది



సామాగ్రితో ప్రత్యేక ఆర్టీసీ బస్సులో పోలింగ్ కేంద్రానికి చేరుకున్నారు. పోలింగ్ కేంద్రంవద్ద పోలీసులు మకాం వేసి సింగరేణి రూరల్ సీఐ బి. తిరుపతిరెడ్డి, ఎస్సై పి. ప్రవీణ్‌కుమార్ సారథ్యంలో బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఓటర్లు అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని తహశీల్దార్ సుధాకర్, ఎంపీడీవో రవీందర్ కోరారు. ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్లు పోలింగ్ బూత్‌లోకి ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్‌ఫోన్లు, పెన్నులు, వాటర్ బాటిళ్ళను తీసుకెళ్ళొద్దని కోరారు. ఓటు హక్కును



వినియోగించుకునే వారిలో పురుషులు 1435, మహిళలు 636మంది ఉన్నారని తెలిపారు. వేసవికాలం దృష్ట్యా ఎండ నుండి ఓటర్లకు రక్షణ కొరకు పోలింగ్ కేంద్రం ఎదుట ప్రత్యేక టెంట్లను, త్రాగునీరు, వైద్య సదుపాయంను ఏర్పాటు చేసినట్లు పంచాయితీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి పంచాయితీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్, ఆర్ఐ సక్రునాయక్, రెవెన్యూ సిబ్బంది, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# రామనామంతో మారుమ్రోగిన భద్రగిరి





**-నేత్రానంద పర్వంగా రామయ్య కళ్యాణం**

**-అధిక సంఖ్యలో వీక్షించిన భక్తజనం**

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవుదినం కావడంతో అనేక మంది భక్తులు శ్రీసీతారామలక్ష్మణుల దర్శనానికై భద్రాచలం విచ్చేసారు. వీరి రాకతో భద్రాద్రి పురవీధులంతా రామనామంతో మారుమ్రోగింది. కాగా అర్చక స్వాములు ఉదయం నుండే శ్రీసీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకస్వాములు వేకువ జాముననే దేవస్థానానికి చేరుకుని శ్రీస్వామి వారి ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం తంతును



నిర్వహించారు. ముందుగా పవిత్ర గౌతమీ నదీ నుండి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ తీర్ధపు బిందెలో జలాలను తీసుకుని వచ్చి శ్రీస్వామి వార్ల మూలవరులను శుభ్రపరిచారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను భక్తుల జయ జయ ధ్వానాల నడుమ దేవస్థాన ఆవరణంలోని చిత్రకూట మండపానికి తీసుకుని వచ్చారు. అర్చకస్వాములు కళ్యాణ తంతు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా అర్చక స్వాములు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి జీవిత చరిత్రను, క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణం జరుగుతున్నంత సేపు భక్తజనులంతా కళ్ళార్పకుండా చూస్తూ తరలించారు. కళ్యాణంలో మొత్తం 115 మంది దంపతులు పాల్గొనగా వీరికి దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

-భక్తులతో కిక్కిరిసిన భద్రాచలం

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అనేక మంది భక్తులు ఉదయం శ్రీస్వామి వారి సన్నిధిలో సుప్రభాత సేవ, అంతరాలయంలో అర్చన, శ్రీస్వామి వారి కళ్యాణ పాదములకు అభిషేకం (భద్రుని కోవెలలో), శ్రీస్వామి వారి మూలవరులకు సువర్ణ తులసీ అష్టోత్తర శతనామార్చన, దేవస్థానం ఆవరణంలోని శ్రీఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద శ్రీరామ రక్షా పూజ, సాయంత్రం పవళింపు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



అదేవిధంగా దేవస్థానం ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారిని భక్తులు దర్శించుకున్నారు. వీరి రాకతో భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం పరిసర ప్రాంగణం, పురవీధులు శ్రీరామ .. జయ రామ .. జయజయ రామ .. అనే నామస్మరణతో మారుమ్రోగాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా భక్తులందరూ కూడా శ్రీస్వామి వారిని కన్నులారా దర్శించుకునేందుకు దేవస్థాన అధికారులు, సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లను నిర్వహించారు. శ్రీస్వామి వారి దర్శనానికై క్యూలైన్‌లలో బారిన తీరిన భక్తులు ఇబ్బందులకు గురి కాకుండా దేవస్థాన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీంద్రరాజు, సూపరింటెండెంట్‌లు కొత్తూర్తి నిరంజన్‌కుమార్‌లింగాల సాయిబాబా, ఇన్స్‌పెక్టర్‌లు శ్రీనివాసరావు, శ్రీనివాసరాజు



పర్యవేక్షించి భక్తులు సులువుగా దర్శనం చేసుకునేలా చర్యలు చేపట్టారు. ఈ ఏర్పాట్లను కార్యనిర్వహణాధికారి (ఈవో) ఆర్. రమాదేవీ సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించి చరవాణి ద్వారా అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులందరికి సులువుగా దర్శనం కలిగేలా చర్యలు తీసుకోవడం పట్ల భక్తజనం హర్షం వ్యక్తం చేశారు. సుదూర ప్రాంతాల నుండి వాహనాలలో వచ్చే భక్తుల సౌకర్యార్ధం ట్రాఫిక్ సిబ్బంది ప్రత్యేక పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశారు. వాహనదారుల వలన పాదచారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్ట చర్యలు చేపట్టారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

### పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు





*పాల్వంచ రూరల్, మే 26 - ప్రభాతవార్త:*
మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి అమ్మవారిని ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో కిటకిటలాడింది. ఉదయంనుంచే పరిసర గ్రామాల నుంచే కాకుండా జిల్లా నలుమూలల





నుంచి, ఇతర జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అన్నప్రాసనలు, వాహన పూజలు, తలనీలాలు అమ్మవారి ఒడిబియ్యం, చీరెలు, కనుములు తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారికి ఒడిబియ్యం, చీరెలు, కనుములు తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు అందించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమును క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటివసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన ఈవో సుదర్శన్ ఆదేశాల మేరకు సిబ్బంది పర్యవేక్షించారు.

### ఆలయ పునర్నిర్మాణానికి విరాళం



*పాల్వంచ రూరల్, మే 26 - ప్రభాతవార్త:*
మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి పాల్వంచ గట్టాయిగూడెంకు చెందిన భక్తులు విరాళం అందించారు. కొండ్రాతీ దుర్గాప్రసాద్ - శిరీష దంపతులు రూ. 5116 నగదును విరాళంగా అందించారు. వారికి పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్ర ప్రసాదాన్ని అందించారు.

### గుండెపోటుతో మహిళ మృతి

*కురవి, మే26, ప్రభాతవార్త*
మండలంలోని కందికొండ గ్రామ సిపియం గ్రామకమిటీ నాయకులు అంబడిపూడి నర్సయ్య-ధనమ్మ కూతురు అనిత గుండెపోటుతో ఆదివారం మరణించింది. విషయం తెలుసుకున్న మండలపార్టీ నాయకులు నల్లపు సుధాకర్ నాయకులతో కలిసి ఆమె భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# సేవా సంపన్నుడు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

## దాతృత్వానికి కేరాఫ్‌గా నిలిచిన ధీశాలి...

## తల్లిదండ్రులను కోల్పోయిన ఇద్దరు విద్యార్థుల ఉన్నత విద్యకు సాయం

## ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్న రాజ్యసభ సభ్యుడు

**ఖమ్మం, మే26, ప్రభాతవార్త:**

ఆయన మనసు ఆకాశమంత సువిశాలమైంది. దాతృత్వంలో భూదేవి అంత పెద్దది. ఎదుటి వారు కష్టాల్లో ఉన్నప్పుడు ఆయన చూపే ఆత్మీయత ఆయన దాతృత్వం ఎల్లలు ఎరుగనిది. జీవితంలో కష్టాలంటే ఏమిటో కండ్లారా చూసి, పట్టుదల క్రమశిక్షణతో ఒక్కోమెట్టూ ఎదుగుతూ అత్యున్నత స్థితికి చేరుకున్న ఆయన నేటికి పేదవాడి కష్టాలను చూస్తే చలించిపోతారు. అందుకే ఆయన వ్యాపారం చేసినా, రాజకీయాలు నెరిపినా నిష్కామయోగిలా, సేవా సంపన్నుడిగా కీర్తి గడిస్తున్నారు. ప్రతీది స్వార్థమయం అయిన నేటిరోజుల్లో ఇంతటి సుగుణాలున్న వ్యక్తి ఖమ్మంలో ఎవరున్నారో ఇప్పటికే మీకు అర్థమై ఉంటుంది. అవును ఆయనే ఎంపీ రాజ్యసభ సభ్యులు, గాయత్రి గ్రానైట్స్ అధినేత, నిగర్వి,దార్శనికుడు వద్దిరాజు రవిచంద్ర అలియాస్ గాయత్రి రవి, అలియాస్ రవన్న, ఇప్పటికే లెక్కలేనన్ని సేవా కార్యక్రమాలకు తన వంతుగా సాయం అందిస్తూ వస్తున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తాజాగా మరోసారి తన మానవత్వం చాటుకుని తనలోని దార్శనికత,సేవా తత్పరతకు హద్దులేవని చాటుకున్నారు. అంతు చిక్కని వ్యాధితో అనతికాలంలోనే తల్లిదండ్రులను కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న ఇద్దరు విద్యార్థులను చేరదీసి వారి ఇంటర్ విద్యకు అవసరమైన డబ్బులు చెల్లించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు కురిపిస్తున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.



**– అనతికాలంలోనే విధివంచితులైన అన్నదమ్ములు –**

ఖమ్మంజిల్లా రఘునాథపాలెం మండలం ఈర్లపూడి గ్రామానికి చెందిన మొగిలిశెట్టి శ్రీనివాసరావు, విజయలక్ష్మి దంపతులకు ఇద్దరు (శశి అభినయ్, పవన్ విలాస్)కుమారులున్నారు. వృత్తిరిత్యా మొగిలిశెట్టి శ్రీనివాసరావు ఆరోగ్యాన్ని కుంగదీసింది. వ్యాది వచ్చిన నాటి నుండి పలు హాస్పిటళ్లలో వైద్యం చేయించినా ఫలితం లేకుండా పోయింది. అసలే పెద కుటుంబానికి చెందిన శ్రీనివాసరావు ఆరోగ్యం బాగు చేయించుకునేందుకు గాను హాస్పిటళ్ల ఖర్చుకు చేతిలో ఉన్న కొన్ని డబ్బులు కూడా హారతి కర్పూరంలా కరిగిపోయాయి. ఈ క్రమంలోనే ఇటీవల కొన్నేళ్ల కిందట శ్రీనివాసరావును మృత్యువు కబళించింది. భర్త చనిపోయి పుట్టేడు దు:ఖంలో ఉన్న విజయలక్ష్మి తన ఇద్దరు కుమారులను చదివించుకునేందుకు పడరాని పాట్లు అన్నీ పడింది. కానీ రెక్కాడితే కానీ డొక్కాడని ఆ కుటుంబంలో మరో పెద్ద విషాదానికి గురైంది. ఎదిగి వస్తున్న ఇద్దరు చిన్నారులకు అండగా ఉన్న వారి తల్లి కూడా అంతు చిక్కని వ్యాదిలో మృత్యువుతో పోరాడి 2020లో తనువు చాలించింది. అంతే ఇక ఆ కుటుంబంలో కారు చీకటి అలముకున్నది. ఇద్దరు చిన్నారులు దిక్కులేని వారయ్యారు. నాయనమ్మ, తాతయ్య దగ్గర వారిని సాకే స్థోమత లేకపోవడంతో తనికెళ్ల గ్రామంలోని వారి అమ్మమ్మ, తాతయ్య తొగరు కృష్ణవేణి, గోపాలరావు వీరద్దరినీ చేరదీశారు. వారు కూడా నిరుపేదలే కావడంతో ఇద్దరు పిల్లల భవిష్యత్తు అందకారంలో పడింది. ఆర్థికసాయం అందించే వారు లేక ఇద్దరూ వారి పోషణకోసం ఓ దుకాణంలో గుమస్తాలుగా చేరాలని ఆలోచిస్తుండగా సరిగ్గా ఇదే సమయంలో తనికెళ్లకు చెందిన సీనియర్ జర్నలిస్టు ఆకుతోట ఆదినారాయణ ద్వారా విద్యార్థుల సమస్య తెలుసుకున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తనదైన శైలిలో స్పందించారు.

**–అమ్మానాన్న లేని లోటు తీర్చిన ధీశాలి వద్దిరాజు రవిచంద్ర –**

ఎదుటి వారి కష్టాలను చూసి చలించిపోయే గుణమున్న ఎంపీ వద్దిరాజు ఇద్దరు విద్యార్థులు దిక్కులేని వారు అయ్యారన్న సమాచారం తెలుసుకుని వారిని చేరదీశారు. ఈ క్రమంలోనే ఆ ఇద్దరిలో పెద్దవాడైన శశి అభినయ్, చిన్నవాడైన పవన్ విలాస్ ఇంటర్ విద్యను పూర్తి చేసేందుకు తాను అండగా నిలిచారు. అందుకు గాను ఒక్కొక్కరికి రూ.1.60లక్షల చొప్పున ఇద్దరికి కలిపి రూ.3.20లక్షల ఖరీదైన ఫీజు చెల్లించి ఖమ్మంలోని రెజొనెన్స్ కాలేజిలో చదివించారు. ఇద్దరు విద్యార్థులకు అమ్మానాన్న లేని లోటు తీర్చారు. కాగా ఇద్దరు విద్యార్థుల్లో పెద్దవాడు ప్రస్తుతం బీటెక్ మూడో సంవత్సరం చదువుతుండగా, చిన్నవాడు పవన్ విలాస్ ప్రస్తుతం ఇంటర్ సెకండియర్ పూర్తి చేశాడు. ఇద్దరు విద్యార్థులకు కూడా ఒకరు 956 మార్కులతో, మరొకరు 910 మార్కులతో ఇంటర్ విద్యలో అత్యుత్తమ ఫలితాలు సాధించి ఎంపీ వద్దిరాజు ఆశయాన్ని నిలబెట్టారు. ఈ మేరకు ఆదివారం విద్యార్థుల కాలేజి ఫీజును ఎంపీ వద్దిరాజు చెల్లించారు. ఈసందర్భంగా వారిద్దరు ఎంపీ వద్దిరాజును రవిచంద్రను కలిసిన సందర్భంగా వారిని ఆశీర్వదించారు. రాబోవు రోజుల్లో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించి ఎదుటివారికి ఆదర్శంగా నిలవాలని ఆ అన్నదమ్ములకు ఎంపీ సూచించారు. తల్లిదండ్రులు లేకపోయినా వారి భవిష్యత్తు కారుచీకట్లో కలిసి పోకూడదన్న ఎంపీ వద్దిరాజు ఆశయానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ సామాజిక వర్గాల ప్రతినిధులు ప్రశంసలు కురిపిస్తున్నారు. కాగా ఇద్దరు విద్యార్థులకు చక్కని విద్యను అందించిన రెజొనెన్స్ విద్యాసంస్థల అధినేత శ్రీధర్‌కు ఎంపీ రవిచంద్ర కృతజ్ఞతలు తెలిపారు. కాగా తమ భవిష్యత్తుకు బాటలు వేసిన ఎంపీ వద్దిరాజు రవిచంద్రసార్ సాయం జీవితాంతం గుర్తుంచుకుంటామని ఆ ఇద్దరు అన్నదమ్ములు మీడియా ప్రతినిధులకు తెలిపారు. కష్టాల్లో ఉన్న మాకు అమ్మానాన్న లేని లోటు తీర్చారని వారు కొనియాడారు. వద్దిరాజు రవిచంద్రకు కృతజ్ఞతలు తెలిపారు.

**– ఆనాథలుగా మారకూడదనే నా ఆలోచన ... ఎంపీ వద్దిరాజు రవిచంద్ర –**

తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలు ఆనాథలుగా మారిపోయి, వారి భవిష్యత్తు అందకారం కాకూడదన్న భావనతోనే వారి ఇంటర్ విద్యకు సాయం అందించాను. వీరిలాగే బాల్యంలో ఎవరూ ఇబ్బందులు పడకూడదు. చదివించే వారు లేక గుమాస్తాలుగా, క్లర్కులుగా,ఉపాధి మార్గం చూపేవారు లేక బంగారు భవిష్యత్తు బలిపీఠం ఎక్కకూడదనే నా సాయం అందించాను. సమాజంలో మనం ఎదుటివారికి చేసే సాయం మన కుటుంబానికి శ్రీరామరక్షలా ఉంటుంది.మనం బతుకుతూ ఎదుటివారిని బతికిద్దాం అదే నిండు జీవితానికి అర్థం పరమార్థం.

**– అమ్మానాన్న లేటు తీర్చారు... శశిఅభినయ్ –**

అమ్మానాన్నలను కోల్పోయి అనాథలుగా మారిపోయేలా ఉన్న మా జీవితంలో విద్యను అందించి ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు బాటలు వేసిన మనసున్న దేవుడు వద్దిరాజు రవిచంద్ర సహాయం మర్చిపోలేము. మా జీవితంలో ఏ స్థాయిలో ఉన్నా ఆయనను గుర్తుంచుకుంటాము. ఆయన అండతోనే ఇంటర్ పూర్తి చేశాము. ఎంపీ గారి స్ఫూర్తితో ఇంటర్‌లో ఉత్తమ మార్కులు సాధించాము. ఉన్నత స్థాయికి చేరుకుంటాం - పవన్ విలాస్ -ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాకు పునర్జన్మను ప్రసాదించారు. తల్లిదండ్రులను కోల్పోయి చదివించే వారు లేక ఆనాథలుగా మారిపోతామనుకున్న మాకు అండగా నిలిచారు. ఆయన మేలు జన్మలో మరిచిపోలేము.ఎంపీ మాకు కొండంత అండగా నిలిచారు. మేము కూడా పెద్దయ్యాక మాలాంటి ఆనాథలకు సాయం చేస్తామని ఎదుటి వారి కష్టాలను పంచుకుంటామన్నారు.

---

# గంజాయి అక్రమ రవాణాను సమర్ధవంతంగా అడ్డు కుంటున్న జిల్లా పోలీసులు

## - మూడు పోలీస్ స్టేషన్ల పరిధిలో రూ.2.58 కోట్ల విలువైన 1035 కేజీల గంజాయి స్వాధీనం

## - గంజాయి రవాణా చేస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తప్పవు : ఎస్పీ రోహిత్‌రాజు







**కొత్తగూడెం క్రైం, మే 26 – ప్రభాతవార్త:**

గంజాయి అక్రమ రవాణాను నిరోధించేందుకు జిల్లా సరిహద్దుల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలను నిర్మూలించడంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో వారితో సమన్వయం పాటిస్తూ సమాచారాన్ని సేకరిస్తూ నిషేదిత గంజాయి రవాణాను అడ్డుకోవడం జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగా శనివారం జిల్లాలోని మూడు పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి రవాణా చేస్తున్న వారిని పట్టుకొని భారీగా గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. భద్రాచలం పోలీస్ స్టేషన్ పరిధిలోని కూనవరం రోడ్‌లో ఆర్‌టీఏ ఆఫీస్, ఎదురుగా భద్రాచలం ఎస్సై విజయలక్ష్మి, తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేస్తుండగా రెండు వాహనాలలో తరలిస్తున్న 427 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. దీని విలువ సుమారు రూ.1,06,58,000 ఉంటుంది. ఈ గంజాయిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మోతుగూడెం, సూకుమామిడి నుంచి ఏడుగురు వ్యక్తులు రెండు వాహనాల్లో ప్లైవుడ్ షీట్స్ మాటున హైదరాబాద్ మూసాపేటకు తరలిస్తూ పోలీసులకు పట్టుబడానదరు. అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని జంగారెడ్డిగూడెం రోడ్‌లోని సాయిబాబా టెంపుల్ వద్ద ఎస్సై శ్రీనివాస్ తన సిబ్బందితో వాహన తనిఖీలు చేస్తుండగా ఒక బొలేరో వాహనంలో నలుగురు వ్యక్తులు పనసకాయల లోడుగా భావించే విధంగా వెనుకభాగంలో 359 కేజీల గంజాయిని దాచిపెట్టుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరిసీతారామరాజు జిల్లా దారకొండ గ్రామం నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా తరలిస్తుండగా పట్టుకోవడం జరిగింది. దీని విలువ సుమారు రూ.89,83,000 ఉంటుంది. అశ్వాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై తిరుపతి తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు నుంచి ప్రత్యేకంగా ఒక ప్రైవేట్ బస్సులో వెనుక లగేజీ క్యాబిన్ లోపల భాగంగా కట్ చేసి బస్సులోపల సీట్ల కింద భాగాన్ని అరల వలే కట్ చేసి 249 కేజీల గంజాయిని అమర్చి హైదరాబాద్‌కు తరలిస్తుండగా అశ్వాపురం పోలీసులు పట్టుకోవడం జరిగింది. దీని విలువ సుమారు రూ.62,07,500 ఉంటుంది. ఈ మూడు ఘటనలలో సుమారుగా రూ.2,58,48,500 విలువ గల 1035 కేజీల నిషేదిత గంజాయిని స్వాధీనం చేసుకొని రవాణాకు ఉపయోగించుకొని వాహనాలను సీజ్ చేసి అట్టి వ్యక్తులను అరెస్టు చేసి జైలుకు పంపడమైంది.

# ఓట్ల లెక్కింపు అత్యంత కీలకం





**ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి**

**లెక్కింపు సిబ్బందికి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వి.పి.గౌతమ్ ఆదేశాలు**

**ఖమ్మం, మే 26, ప్రభాతవార్త:**
ఎన్నికల ప్రక్రియలో ఓట్ల లెక్కింపు అత్యంత కీలకమని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వి.పి.గౌతమ్ తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియపై నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో లెక్కింపు సిబ్బందికి ఆదివారం ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై, లెక్కింపు సిబ్బందికి విధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 4న జరిగే లోక్‌సభ సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా పాటించాలన్నారు. ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్‌లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో ఓట్ల లెక్కింపుకు 8హాళ్ళు సిద్ధం చేసినట్లు, ఒక్కో ఆసెంబ్లీ సెగ్మెంట్‌కు ఒక హాల్ చొప్పున 7 ఆసెంబ్లీ సెగ్మెంట్లకు 7హాళ్ళు, పోస్టల్ బ్యాలెట్ కొరకు లెక్కింపు కొరకు ఒక హాల్ ఏర్పాట్లు చేశామన్నారు. ఒక్కో హాల్లో 14టేబుళ్ళ చొప్పున ఏర్పాటు చేసినట్లు, ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్లో 355 పోలింగ్ కేంద్రాలు ఉన్నందున 18టేబుళ్ళు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అధికారులు సిబ్బంది సరైన అవగాహనతో సమగ్ర కార్యచరణతో ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిర్వహించాలని కౌంటింగ్ ప్రతిదశలోను అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. కంట్రోల్ యూనిట్ ట్యాగ్‌లు పరిశీలించుకోవాలని ఫారం17-సిలో ఓట్లు, కంట్రోల్ యూనిట్‌లో ఓట్లను సరిచూసుకోవాలన్నారు. కంట్రోల్ యూనిట్‌లో టోటల్, రిజల్ట్ బటన్‌లు మాత్రమే వాడాలని, ఏ ఒక్క కంట్రోల్ యూనిట్‌లో మెమోరి డిలీట్ చేయడానికి వీలులేదని ఆయన తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఈవిఎంలో ఓట్ల లెక్కింపుపై కలెక్టర్ వివరించారు. వివిధ దశల్లో ఎదురయ్యే సమస్యలు వాటిని పరిష్కరించే విధానాన్ని ఆయన వివరించారు. కౌంటింగ్ హాల్‌లో అధికారులు సిబ్బంది నిర్వర్తించాల్సిన విధులపై పూర్తిస్థాయి అవగాహన పెంపొందించు కోవాలన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో కౌంటింగ్ సిబ్బంది విధులు, నిబంధనలు, కౌంటింగ్ హాళ్ళు, పోస్టల్ బ్యాలెట్లు, ఈవిఎం ఓట్ల లెక్కించే విధానం టేబుళ్ళ ఏర్పాటు, చెల్లని ఓట్లు, చెల్లనవి గుర్తించడం, వాటిని వేరుచేయడం, ఫలితాల నివేదిక సిద్ధం చేయడం, బోర్డుపై వెల్లడించడం, అవసరమైన పత్రాలను సరిచేయడం, తిరిగి ఈవిఎంలను సీల్ చేయడం, స్ట్రాంగ్‌రూంకి తరలించడంతదితర అంశాలపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా శిక్షణ నోడల్ అధికారులు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి, శిక్షణ నోడల్ అధికారి జిల్లా ఉపాధికల్పన అధికారి కె.శ్రీరామ్, సహాయ శిక్షణ నోడల్ అధికారి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్‌గోపాల్, కౌంటింగ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మాత రమాబాయి, గాయని బెల్లి లలిత వర్ధంతి

**ఖమ్మంకల్లూరల్, మే26,ప్రభాతవార్త:**
ప్రపంచ మేధావిగా ప్రసిద్ధి గాంచి, భారత దేశ రాజ్యాంగ నిర్మాతగా ప్రపంచ వ్యాప్తంగా సుపరిచితుడైన మహనీయుడు బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సతీమణి మాత రమాబాయి, తెలంగాణ ప్రజల అస్తిత్వానికి ప్రతీక వంటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు తన గళంతో మలి దశ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి, అమరురాలైనా గాయని బెల్లి లలిత వర్ధంతి కార్యక్రమం సోమవారం ఉదయం 11గంటలకు ఖమ్మంనగరంలోని వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్రబాయి, గౌరవ అధ్యక్షురాలు షేక్ నజీమా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మాత రమాబాయి, చెల్లి బెల్లి లలితల జీవితాలు సామాజిక నేపథ్యం వేరైనప్పటికీ వారి నిబద్ధత అంకితభావం నేటి మహిళలకు స్ఫూర్తిదాయకం, ఆదర్శనీయమని ప్రకటనలో పేర్కొన్నారు. ఇరువురి వర్ధంతి కార్యక్రమానికి మహిళలు, మహిళా సంఘాల బాధ్యులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల అలజడి

**-బంద్ నేపథ్యంలో చెదురుమొదురు సంఘటనలు**
**-బీజాపూర్‌లో సెల్ టవర్ పేల్చివేత**
**-పూసుగుప్ప - వద్దిపేటలో ప్రధాన రహదారిపై చెట్లు నరికివేత**





**చర్ల, ప్రభాతవార్త :**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన ఆపరేషన్ కగార్‌లో భాగంగా దండకారణ్యంలోని ఆదివాసీలపై హెలికాప్టర్ దాడులు, డ్రోన్ దాడులు భారీ ఎత్తున చేపట్టిన కూంబింగ్‌కు వ్యతిరేకంగా అమాయక ఆదివాసీలపై భద్రతా బలగాలు జరుపుతున్న కాల్పులను నిరసిస్తూ ఆదివారం మావోయిస్టులు ఛత్తీస్‌ఘడ్ బంద్ పిలుపునిచ్చారు. మావోయిస్టులు బంద్ నేపథ్యంలో అక్కడక్కడ అలజడులు సృష్టించారు. బీజాపూర్ జిల్లాలోని కదూల్‌నాగర్ పోలీసు స్టేషన్ పరిధిలో అడెడ్ ప్రాంతంలో ఉన్న సెల్ టవర్‌ను దగ్ధం చేయడమే కాకుండా పక్కనున్న జనరేటర్‌ను సైతం తగలబెట్టి పోలీసులకు సవాల్ విసిరారు. తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు చర్ల మండలంలోని వద్దిపేట - పూసుగుప్ప ప్రధాన రహదారిలో ఉన్న రోటంత వాగుకు ఇరువైపులా శనివారం రాత్రి భారీ ఎత్తున చెట్లను నరికి పడేశారు. కల్వర్టులకు సైతం నిప్పు పెట్టారు. చెట్లు నరికి వేయడంతో పక్కనే ఉన్న కరెంటు స్థంబాలు విరిగి పడిపోవడంతో మారుమూల గ్రామాలైన ఉంజుపల్లి, వద్దిపేట, పూసుగుప్ప గ్రామాలకు కరెంటు సరఫరా నిలిచిపోయింది. వద్దిపేట, పూసుగుప్ప బేస్ క్యాంపుల మధ్యస్థ భాగంలో మావోయిస్టులు ఈ ఘటనకు పాల్పడ్డారు. అర్ధరాత్రి సమయం కావడంతో ఎక్కడ ఏం జరుగుతుందో అన్న ఆందోళన స్థానిక ప్రజానీకంతో పాటు బేస్ క్యాంపు బలగాల్లోను ఒకింత ఆందోళన నెలకొంది. తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్, ఒడిస్సా, ఆంధ్ర సరిహద్దు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ భయ భ్రాంతులకు గురి చేశారు. స్వల్ప సంఘటనల మినహా మావోయిస్టుల బంద్ ప్రశాంతంగా ముగిసింది.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్**



## జర్నలిస్టులకు ఉచిత హోమియో మందులు పంపిణీ

**ప్రారంభించిన కె.రాంనారాయణ**

**జనరల్ బోగీలు పెంచాలనే కరపత్రాలు ఆవిష్కరణ**

**ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**
నగరంలో జర్నలిస్టులకు ప్రముఖ హోమియో వైద్యులు పరికిపండ్ల ఆశోక్ ఉచితంగా హోమియో మందులను పంపిణీ చేశారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో టియూడబ్ల్యూజే(ఐజెయు) ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాంనారాయణ ప్రారంభించారు. అనంతరం రాంనారాయణ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఉచితంగా హోమియో మందులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. అనంతరం డాక్టర్ పరికిపండ్ల ఆశోక్ మాట్లాడుతూ వడదెబ్బ తగలకుండా జర్నలిస్టు సోదరులకు ఈ మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రైలులో ఐదు సాధారణ బోగిల సాధన సమితి జాతీయ కన్వీనర్‌గా తాను జనం కోసం జనరల్ బోగీలు కావాలన్న డిమాండ్‌తో కోటి ఉత్తరాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి మద్దతు తెలపాలని కోరారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం జర్నలిస్టులకు హోమియో మందులను పంపిణీ చేశారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు మైసా పాపారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజే(ఐజెయూ) రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావ్, జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు, ఖమ్మం ప్రెస్‌క్లబ్ కోశాధికారి నామా పురుషోత్తం, జర్నలిస్టు నాయకులు మేడి రమేష్, పసుపులేటి సత్యనారాయణ, కళ్యాణ్, మధులత పాల్గొన్నారు.

## కవిరాజ్‌నగర్‌లో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

**కార్పొరేషన్, మే 26, ప్రభాతవార్త:**



నగరంలోని కవిరాజ్‌నగర్ 5,6 ఏరియాలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ఖమ్మం కమిటీ సభ్యుల వారి ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం ఆదివారం జరిగింది. త్రిమత ఏకైక గురువు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు రచించిన ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంథాలను ప్రచారం చేశారు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అను మూడు ఆత్మల వివరం తెలుసుకొనుట వలన మధ్యాత్మ ఆరాధనతో ధర్మములు స్థాపన జరుగుతుంది. అదే త్రైత సిద్ధాంతం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ఖమ్మం కమిటీ అధ్యక్షుడు సభ్యులు నాగ రాజు, లక్ష్మణ్, భరత్,సూర్యతేజ, సంజయ్, అశ్విని, సుజాత, మమత, జయలక్ష్మి, ఐశ్వర్య, హర్షిత,పల్లవి, సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.




## కష్టాలను ఎదుర్కొన్నవాడే నిజమైన కమ్యూనిస్టు

- మణుగూరు మండల రాజకీయ క్లాసులో

సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ

*మణుగూరు, ప్రభాతవార్త, మే 26 :*



అన్ని వర్గాల పేదల కోసం సీపీఎం పని చేస్తుందని, కష్టాలను ఎదుర్కొన్నవాడే నిజమైన కమ్యూనిస్టు అని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మండలం పగిడేరు గ్రామంలో నిర్వహించిన సీపీఎం మండల రాజకీయ శిక్షణా తరగతుల్లో పాల్గొని మాట్లాడారు. దేశంలో సీపీఎం పార్టీది త్యాగాల చరిత్ర అన్నారు. ఈ దేశాన్ని అత్యధిక కాలం పాలించిన కాంగ్రెస్ పార్టీ స్వతంత్ర పోరాట ఫలితాలను ప్రజలకు అందకుండా చేసిందన్నారు. బూర్జువ పార్టీలు అన్ని ప్రజలను దోపిడి చేస్తున్నాయని అన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి కొడిశాల రాములు, నెల్లూరి నాగేశ్వరరావు, దామల్ల లెనీన్‌బాబు, సత్రసల్లి సాంబశివరావు, బొల్లం రాజు, పిట్టల నాగమణి, నందం ఈశ్వర్‌రావు, నర్సింహారావు, పాపారావు, ఉప్పలయ్య, సత్యావతి, శంకర్, రాజు, యుగంధర్, భూషణం, పద్మ, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

## రెండున్నర క్వింటాళ్ళ గంజాయి పట్టివేత

*అశ్వాపురం,మే26,ప్రభాతవార్త.*



ప్రైవేటు బస్సు క్యాబిన్ డిక్కీకింద ఎలాంటి అనుమానం రాకుండా ఒరిస్సా నుండి హైదరాబాద్ తరలిస్తున్న రెండున్నర క్వింటాళ్ల గంజాయిని ఆదివారం మండలపరిధిలోపి సీతారామపురం వద్ద అశ్వాపురం పోలీసులు పట్టుకున్నారు. పట్టుబడ్డ గంజాయి విలువ సుమారు 66లక్షల రూపాయలు వుంటుందని పోలీసులు తెలిపారు. బస్సును సీజ్‌చేసి గంజాయిని స్వాధీనపర్చుకొని దానిని తరలిస్తున్న మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన నరేష్‌రెడ్డి రవీందర్‌రెడ్డి భరత్ కుమార్‌రెడ్డిలను అరెస్ట్ చేశారు. బస్సును తనిఖీచేసిన వారిలో ఎస్సై తిరుపతిరావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రామాలయం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానానికి విరాళం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి విశాఖపట్నంకు చెందిన ఎస్.అనంతరావు, శ్రీలక్ష్మి దంపతులు రూ.1లక్ష విరాళం అందజేశారు. ఆదివారం శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్ని దేవస్థాన ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరాజుకు అందజేశారు. శ్రీస్వామిని దర్శించుకున్న అనంతరం దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.



# నేడు పట్ట భద్రుల పోలింగ్

- పట్టభద్రుల పోలింగ్‌కు సర్వసిద్ధం

- పినపాకలో 8,551 మంది పట్టభద్రుల ఓటర్లు

- పట్టభద్రుల ఓటర్ల కోసం 11 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

- అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత

- మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి

*మణుగూరు, ప్రభాతవార్త, మే 26 :*



పినపాక నియోజకవర్గంలో నేడు జరగనున్న (పట్టభద్రుల) ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ప్రభుత్వ అధికార యంత్రాంగం అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేసి పోలింగ్ సామాగ్రిని, సిబ్బందిని పోలింగ్ స్టేషన్లకు తరలించారు. పినపాక నియోజకవర్గంలో పట్టభద్రుల ఓటర్లు 8,551 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ నెల 27న సోమవారం జరగనున్న నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పినపాక నియోజకవర్గంలో పట్టభద్రుల కోసం 11 పోలింగ్ కేంద్రాలు ఏర్పాట్లు చేసి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఉదయం 8 గంటల నుంచి సాయంత్ర 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని ఆదివారం మణుగూరు తహసీల్దార్ వి.రాఘవరెడ్డి తెలిపారు. మణుగూరు మండలంలో 3, అశ్వాపురం మండలంలో 2, బూర్గంపాడు మండలంలో 2, పినపాకలో 1, కరకగూడెంలో 1, గుండాలంలో1, అళ్లపల్లిలో 1 చొప్పున 11 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా ఈ పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 8,551 మంది పట్ట భద్రులు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఇందులో మహిళలు 3609 మంది, పురుషులు 4942 మంది మొత్తం 8551 పట్ట భద్రుల ఓటర్లు ఉన్నారు. మణుగూరు మండలంలో ఏర్పాటు చేసిన 239 పోలింగ్ కేంద్రంలో 981 మంది, 240 పోలింగ్ కేంద్రంలో 1043 మంది, 241 పోలింగ్ కేంద్రంలో 1068 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అశ్వాపురం మండలంలో ఏర్పాటు చేసిన 237 పోలింగ్ కేంద్రంలో 696 మంది, 238 పోలింగ్ కేంద్రంలో 573 మంది, బూర్గంపాడు మండలంలో ఏర్పాటు చేసిన 235 పోలింగ్ కేంద్రంలో 1091 మంది, 236 పోలింగ్ కేంద్రంలో 987 మంది, గుండాల మండలంలో ఏర్పాటు చేసిన 245 పోలింగ్ కేంద్రంలో447 మంది, ఆళ్లపల్లి మండలంలో ఏర్పాటు చేసిన 244 పోలింగ్ కేంద్రంలో 239 మంది, కరకగూడెం మండలంలో ఏర్పాటు చేసిన 243 పోలింగ్ కేంద్రంలో 598 మంది, పినపాక మండలంలో ఏర్పాటు చేసిన 242 పోలింగ్ కేంద్రంలో 828 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

**అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత**

**- మణుగూరు డీఎస్పీ వి. రవీందర్‌రెడ్డి**

పినపాక నియోజకవర్గంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం అన్ని పోలింగ్ స్టేషన్ల వద్ద కట్టు దిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి తెలిపారు. ఆయన ఆదివారం ప్రభాతవార్తతో మాట్లాడారు. ఈ నెల 27న జరగనున్న వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేసినట్లు మణుగూరు సబ్ డివిజన్‌లో పోలింగ్ కేంద్రాల వద్ద సీఆర్‌పీఎఫ్, స్థానిక పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద పటిష్టమైన భద్రత ఉంటుందని, ఇప్పటికే 144 సెక్షన్ అమలులో ఉందన్నారు. ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బందితో భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని, అన్ని మండలాల ప్రజలు, పట్ట భద్రులు, రాజకీయ పార్టీల నాయకులు పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని అన్నారు. ప్రతి మండలంలో పోలీసు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# అక్రమ బదిలీలను నిలిపివేయాలి

- అందర్ని ఐక్యం చేసి ఆందోళన నిర్వహిస్తాం

- మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, మే 26 :*




సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో సింగరేణి కార్మికుల అక్రమ బదిలీలను వెంటనే నిలిపివేయాలని ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు మల్లెల రామనర్సయ్య అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఏరియా పీవీకాలనీ ఏఐటీయూసీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థ యాజమాన్యం తన ఇష్టం వచ్చినట్లుగా కార్మికులను ఇబ్బందులు పెడుతుందన్నారు. అనవసరంగా కార్మికులను బదిలీ చేస్తూ వేధిస్తుందన్నారు. కొంతమ మంది అధికారులు తమ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని కొందరి ప్రయోజనాల కోసం బదిలీలు చేస్తున్నారని ఆరోపించారు. సమస్యల కోసం ప్రశ్నిస్తే ఎలక్షన్ కోడ్ ఉందని చెప్పిన ఏరియా అధికారులు కార్మికులను బదిలీ మాత్రం చేస్తున్నారని అన్నారు. ఇలాంటి సంఘటనలు ఏరియాలో ఇదే ప్రథమం అని అన్నారు. కొందరు అధికారులు నియమ నిబధనలు పక్కన బెట్టి బదిలీల ప్రక్రియ నిర్వహిస్తున్నారని, వారు పద్ధతి మార్చుకోవాలని లేని పక్షంలో అన్ని యూనియన్లను ఐక్యం చేసి ఆందోళన నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో బ్రాంచి నాయకులు మేకల ఈశ్వర్‌రావు, పుల్లారావు, నంబూరి శ్రీనివాస రావు, అబ్దుల్ సుభానీ, ఆవుల నాగరాజు, గంగాధర్‌రావు, సురేందర్, విజయ్‌కుమార్, శరత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపిద్దాం

*అశ్వాపురం,మే26,ప్రభాతవార్త.*



నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో సీపీఐ సీపీఎం టీజేఎస్ పార్టీలు బలపరుస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపిద్దామని పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఉద్యోగ ఖాళీలను నిష్పక్షపాతంగా అర్హత కలిగిన నిరుద్యోగులతో భర్తీచేస్తూ ముందుకు సాగుతున్న నేపథ్యంలో పట్టభద్రులందరూ ఆలోచించి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీపీ ముత్తినేని సుజాత సీపీఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్ టిడిపి తరపున వాసు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి బొజ్జ కృష్ణ చెంచల రాము ఎంహెచ్‌డి రాష్ట్ర యువసేన అధ్యక్షుడు గొల్లపల్లి నరేష్‌కుమార్ ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు మోసిన్ సీపీఐ నాయకులు సురేందర్‌రెడ్డి రాయపూడి రాజేష్ ఈనపెల్లి పవన్‌సాయి చింతల హరీస్ తదితరులు పాల్గొన్నారు.

# దేవుడి భూములకే శఠగోపం

**-పరాధీనంల పాలవుతున్న ఆలయాల భూములు -వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం**
**-చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం -రియల్టార్‌ల గుప్పిట్లోకి వెళ్తున్న ప్రభుత్వ భూములు**

భువనగిరి, ప్రభాతవార్త : ధూప, దీప, నైవేద్యం ఆలయ పరిరక్షణకు దాతలు వితరణ చేసిన భూములను పరిరక్షించడంలో దేవాదాయ శాఖ అధికారులు నిర్లక్ష్యం చూపుతుండడంతో ఆలయ భూములు



దర్జాగా అన్యాక్రాంతం అవుతున్నాయన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. రాజుల సొమ్ము రాళ్ళ పాలు ... దేవుడి సొమ్ము దేశదిమ్మరుల పాలు అన్న చందంగా మారింది. దేవుడు సొమ్మే కదా అని తేరగా కొంతమంది దర్జాగా కబ్జాలకు పాల్పడుతుండడంతో వేలాది ఎకరాలు అన్యాక్రాంతం అవుతున్నాయి. ఇదిలా ఉండగా ... ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో గల దేవాదాయ శాఖ పరిధిలో జనగామ, యాదాద్రి, సూర్యాపేట, నల్గొండ జిల్లాలు కొనసాగుతున్నాయి. వాస్తవంగా ఉమ్మడి జిల్లా పరిధిలోని ఈ జిల్లాల పరిధిలో ఆలయాల పేరిట సుమారుగా 18,428 ఎకరాలు ఉన్నట్లు తెలుస్తుంది.

జనగామ జిల్లాలో 2,380 ఎకరాలు, యాదాద్రి జిల్లాలో 2570, సూర్యాపేట జిల్లాలో 7461, నల్గొండ జిల్లాలో 6061 ఎకరాల దేవాదాయ శాఖ భూములు ఉన్నట్లు దేవాదాయ శాఖ అధికారుల రికార్డుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. వాస్తవంగా ఉమ్మడి జిల్లా పరిధిలో గల దేవాదాయ శాఖ పరిధిలో గల జనగామ జిల్లాలో 302, యాదాద్రి జిల్లాలో 317, సూర్యాపేట జిల్లాలో 432, నల్గొండ జిల్లాలో 844



ఆలయాలు ఉండగా ... వాటిలో దూప, ధీప నైవేద్యం చేయడానికి సుమారుగా 933 మంది అర్చకులు విధులు నిర్వహిస్తున్నారు. సుమారుగా 650 ఎకరాల భూములు అన్యాక్రాంతం అయినట్లు బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. మోత్కూరు మండలం దాచారం గ్రామంలో గల శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం పేరిట పాటిమట్ల, దాచారం, ఉప్పులంచె, మణిమద్దె, మానాయికుంట గ్రామంలో సుమారుగా 62 ఎకరాల భూములు ఉన్నట్లు తెలిసింది. మోత్కూరు మండలంలోని గుజులాపురం గ్రామంలో శ్రీవెంకటేశ్వర స్వామి వారి ఆలయం పేరిట 7.17 ఎకరాల తరి, 30.08 ఎకరాల కుష్కి, ఇదే గ్రామంలో గల లక్ష్మీనరసింహాస్వామి ఆలయం పేరిట 13 కుంటల తరి, 58.03 ఎకరాల కుష్కి భూములు ఉన్నాయి. ముషిపట్ల గ్రామంలో ఈ దేవాలయంకు సంబంధించిన భూములు భారీగా అన్యాక్రాంతం అయినట్లు బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. గట్టుసింగారం గ్రామంలో గల శ్రీవెంకటేశ్వర స్వామి వారి ఆలయం పేరిట 30 కుంటల తరి, 14.30 ఎకరాల కుష్కితో పాటు శివమహాదేవర స్వామి ఆలయం పేరిట 14.02 ఎకరాల భూములు దేవాలయాల పేరు మీద కలవు. మోత్కూరు మండలంలోని పొడిచేరు గ్రామంలో గల వెంకటేశ్వర స్వామి ఆలయం పేరిట 6.35 ఎకరాల తరి, 13.07 ఎకరాల కుష్కి భూములు కలవు. బీబీనగర్ మండలంలో మహదేవపురం గ్రామంలో వేణుగోపాలస్వామి ఆలయానికి సంబంధించిన సర్వే నెంబర్ 98,99,113



సర్వే నెంబర్‌లో గల సుమారు 10 ఎకరాల భూమి ఒక భూస్వామి చేతిలో కబ్జాకు గురైందన్న ఆరోపణలు ఉన్నాయి. చౌటుప్పల్ మండలంలో చీపల్‌పహాడ్ గ్రామంలోని శ్రీరంగనాథస్వామి దేవాలయానికి 7 ఎకరాల 38 కుంటల భూమి, దేవులమ్మనాగారంలో శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయం పేరిట 20.14 ఎకరాల భూమి, దండు మల్కాపురంలోని రామలింగేశ్వరస్వామి ఆలయం పేరిట ఉన్న 11 ఎకరాల భూమి దేవాలయం పేరు మీద కాకుండా అర్చకుని పేరు మీద పట్టాదారు పాస్‌పుస్తకం జారీ కావడంతో సదరు పాస్‌పుస్తకాన్ని రద్దు చేయాలని కోరుతూ ఎండోమెంట్ అధికారులు ట్రిబ్యూనల్‌ను ఆశ్రయించారు. లింగోలిగూడెంలో శివమహాదేవిస్వామి ఆలయానికి 11.18 ఎకరాలు, లింగోట గ్రామంలో గల ఓంకారేశ్వర స్వామి ఆలయం పేరిట 29.05 ఎకరాలు, తంగెడపల్లి గ్రామంలో శ్రీవేణుగోపాలస్వామి ఆలయం పేరిట 3.02 ఎకరాల భూములు కలవు. రాజాపేట మండలంలో 23 దేవాలయాలు ఉండగా 112 ఎకరాల భూములు ఉండగా ఇందులో పాముకుంటలో వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి చెందిన 16 ఎకరాల భూమి కొంతమంది ఏకంగా కబ్జా చేయడమే కాకుండా సమాధులు నిర్మించినట్లు సమాచారం. అడ్డగూడూరు మండలంలోని కోటమర్తి గ్రామంలో 18 ఎకరాల 15 కుంటలు, వెల్దేవి గ్రామంలో 14.26 ఎకరాలు, జానకిపురం గ్రామంలో 29.39 ఎకరాలు భూములు కలవు. ఇదిలా ఉండగా గుండాల మండలం వస్తాకొండూర్ గ్రామంలో పురాతనమైన రాజన్నగుడి ఆనవాళ్ళు లేకుండా కొంతమంది రియలేస్టేట్ వ్యాపారులు ఆలయాలనే ధ్వంసం చేశారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. పురాతనమైన దేవాదాయ శాఖకు సంబంధించిన విగ్రహాలను కావాడాల్సిన ఆ శాఖ అధికారులు నీటి వరకు వస్తాకొండూర్ గ్రామం వైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదని ఆ గ్రామస్థానికులు దుమ్మెత్తి పోస్తున్నారు. దీనికి తోడు గుండాల మండలంలోని మాసానపెల్లి గ్రామంలో హనుమాన్ ఆలయం పేరిట, 7 ఎకరాల 16 కుంటలు, సుద్దాల గ్రామంలో శ్రీవేణుగోపాలస్వామి ఆలయం పేరిట 43.29



ఎకరాలు, ఇదే గ్రామంలో శివాలయం పేరిట 4.22 ఎకరాలు, ఆంజనేయస్వామి ఆలయం పేరిట 5.01 కుంటల భూములు కలవు. బ్రాహ్మణపల్లి గ్రామంలో శివాలయం, ఆంజనేయస్వామి ఆలయాల పేరిట 28.31 ఎకరాల భూములు కలవు. సీతారాంపురం గ్రామంలో శివాలయం పేరిట 32 కుంటలు, అనంతారం గ్రామంలో శ్రీబాలాజీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం పేరిట 4 ఎకరాలు 27 కుంటల భూములు కలవు. ఇదిలా ఉండగా ... దేవాదాయ శాఖ భూములు రోజు రోజుకు రియల్టర్‌ల గుప్పిట్లోకి వెళ్తున్నాయన్న ఆరోపణలతో పాటు ఆలయాల భూములకు సమీపంలో గల కొంతమంది వ్యక్తులు దర్జాగా అన్యాక్రాంతం చేసుకుంటున్న దేవాదాయ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 88,672 ఎకరాల ప్రభుత్వ భూములు ఉండగా, అందులో రైతుల సౌలభ్యం 32,466 ఎకరాల భూములను అసైన్డ్ చేశారు. ఇందులో



సుమారుగా 5,342 ఎకరాల భూములు అన్యాక్రాంతం అయినట్లు ఆరోపణలు బలంగా వినిస్తున్నాయి.

### దేవాలయ శాఖ భూములను అన్యాక్రాంతం చేసే వ్యక్తులు ఏ స్థాయిలో ఉపేక్షించం ఎండోమెంట్ కమీషనర్ కే.మధన్‌మహేంద్రకుమార్

దేవాదాయ శాఖ పరిధిలోకి వచ్చే ఆలయాల భూములను అన్యాక్రాంతం చేసే వ్యక్తులు ఏ స్థాయిలో ఉన్నా ఉపేక్షించకుండా శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఉమ్మడి నల్గొండ జిల్లా అసిస్టెంట్ కమీషనర్ కే.మదర్ మహేంద్రకుమార్ అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా దేవాదాయ శాఖ పరిధిలో గల జనగామ, యాదాద్రి, భువనగిరి, సూర్యాపేట జిల్లాల పరిధిలోని దేవాదాయ శాఖకు సంబంధించిన భూములకు వద్ద సంబంధించిన దేవాలయాల పేరిట బోర్డులను ఏర్పాటు చేయడంతో పాటు ఆలయ భూములను కాపాడేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

### ఆరుణోదయ సాంస్కృతిక తరగతులు విజయవంతం చేయండి




ఇల్లందు,అర్బన్,మే, ప్రబాతవార్త26: పట్టణంలోని ఎల్లన్న విజ్ఞన కేంద్రంలో ఈ నెల 29 నుంచి జిల్లా స్థాయి అరునోదయ సాంస్కృతి తరగతలను నిర్వహిస్తున్నట్లు అసంఘం జిల్లా కార్యదర్శిర్శి నిమ్మల రాంబాబు,జిల్లా అధ్యక్షుడు బుర్ర రాఘవులు తెలిపారు.ఈ సందర్బంగ వారు మాట్లాడుతూ,ప్రస్తుత ఆరునోదయ సంఘం పరిస్థితి భవిష్యత్తు ప్రణాళిక పైన రంగాంరెడ్డి,జయరాజు, యశ్వల్,లింగాల వెంకన్న,భాస్కర్ తదితరులు ఈ తరగతులు నిర్వహించన్నుట్లు తెలిపారు.ఈ తరగతులకు అధికసంఖ్యంలో ఆరుణోదయ కళాకారులు హజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

### ఎమ్మెల్సీ పోలింగ్‌బూత్‌లను పరిశీలించి పోలీసులు



ఇల్లందు,అర్బన్,మే, ప్రబాతవార్త26: ఖమ్మం,వరంగల్ నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నట్లు డీఎస్పీ చంద్రభాను తెలిపారు.ఆదివారం పోలింగ్‌కేంద్రాలను తనిఖీ చేశారు.పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పట్టణంలోని జేకే సింగరేణి హైస్కూల్,గర్ల్స్ హైస్కూల్ నందు మొత్తం ఐదుపోలింగ్ బూతులు ఉన్నట్లు తెలిపారు.ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుండా ప్రశాంత వాతవరణంలో ఎన్నికలు జరిగే పార్టీలు సంబంధిత నాయకులు పనిచేయాలన్నారు.అయన వెంట సీఐ కరుణాకర్,సిబ్బంది ఉన్నారు.

### ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన



ఇల్లందు,అర్బన్,మే, ప్రబాతవార్త26: మండంలోని పోచారం పంచాయతీలో ఆర్ఎంపీ వైద్యుడు ఆఖిల్ నేతృత్వంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు.ఈ వైద్యశిబిరానికి చుట్టపక్కల గ్రామస్తులుఅధిక సంఖ్యలో పాల్గొని వైద్యపరిక్షలు చేయించుకున్నారు.ఈ సందర్భంగ ప్రజలకు అనేక వైద్య సంబంధమైన సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం,హైద్రాబాద్‌లకు చెందిన వైద్యులు సుబుర్,షాహిరోజ్,మహమ్మద్,షోయబ్‌ఖాన్,శ్రావణ్‌రెడ్డి తదతరులు పాల్గొన్నారు.వైద్యపరీక్షలు చేయించుకన్న వారికి ఉచితంగ మందులు ఇచ్చారు.

# దీవించు యాదగిరీషా ...!

- భక్తులతో కిక్కిరిసిన యాదగిరిగుట్ట
- భక్తుల సేవల్లో తరించిన దేవస్థాన యంత్రాంగం
- పరిస్థితులను సమీక్షించి,అధికారులను అప్రమత్తం చేసిన ఈవో
- రూ.1,02,68,099లు సమకూరిన ఆదాయం
- భక్తులు సంతృప్తి చెందేలా సేవలు అందించాం

ఈవో ఏ.భాస్కరరావు







**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టపై వేంచేసి ఉన్న స్వయంభు శ్రీలక్ష్మీనరసింహాస్వామి దేవస్థాన ప్రాంగణం భక్తులకు కిక్కిరిసింది. వేసవి సెలవులు కావడం, అదేవిధంగా వరుసగా సెలవులు రావడంతో యాదాద్రి సన్నిధికి భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకై రాష్ట్ర నలుమూలల నుంచి యాదగిరిగుట్టకై పోటెత్తారు. వీరి రాకతో దేవస్థానం ప్రాంగణమంతా లక్ష్మీనారసింహా గోవిందా అనే నామజపంతో మారుమ్రోగింది. స్వామి వారిని దర్శించిన భక్తులు తన్మయత్వంతో పునీతులై దీవించు యాదగిరీషా అంటూ వేడుకుని తమ మొక్కులను చెల్లించుకున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి భక్తులకు అసౌకర్యం కలుగకుండా తగు చర్యలు తీసుకున్నారు. భక్తులు శ్రీస్వామి వారి అంతరాలయంలో పాల్గొనే బ్రేక్ దర్శనం సుమారు 1 గంట సేపు ఉండగా దానికి 30 నిమిషాలకు కుదించి భక్తులందరూ స్వామి వారిని సేవించేలా ప్రణాళికలు రచించారు. వృద్ధులు వేసవి తాపానికి, ఉబ్బకు ఉక్కిరిబిక్కిరి కాకుండా ప్రత్యేక క్యూలైన్‌లలో వీల్‌చైర్ సహాయంతో శ్రీస్వామి వారి దర్శనభాగ్యం కల్పించారు. స్వామి వారి దర్శనం అనంతరం భక్తులు ప్రసాదం కొరకు క్యూలైన్‌లలో తోపులాటలు జరగకుండా బస్టాండ్ సమీపంలో, శివాలయం వద్ద ప్రత్యేక ప్రసాద కౌంటర్‌లను ఏర్పాటు చేసి భక్తులందరికి శ్రీస్వామి వారి ప్రసాదం అందేలా చర్యలు చేపట్టారు. అదేవిధంగా దేవస్థానంలోని షెడ్ల కింద భక్తులు దర్శనం అనంతరం కొద్దిసేపు సేదతీరారు. కొండపై గల దేవస్థాన ప్రాంగణంలో పురవీధులలో, ప్రసాద కౌంటర్ల వద్ద, కొండ కింద కళ్యాణ కట్ట, సత్యనారాయణ స్వామి వ్రత మడపంలో ఎటు చూసినా భక్తజన సందోహంతో కిటకిటలాడింది. ఈ ఏర్పాట్లను కార్యనిర్వహణాధికారి (ఈవో) ఏ.భాస్కరరావు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ దేవస్థాన యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ పలు సూచనలు చేశారు. అధికారులందరూ భక్తుల భద్రత దృష్ట్యా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేలా శ్రీస్వామి వారి అంతరాలయంలో ఉండి సిబ్బందికి పలు సూచనలు చేశారు. భక్తులందరికి సులువుగా దర్శన భాగ్యం కలిగేలా చర్యలు తీసుకోవడం పట్ల భక్తజనం హర్షం వ్యక్తం చేశారు. సుదూర ప్రాంతాల నుండి వాహనాలలో వచ్చే భక్తుల సౌకర్యార్థం ట్రాఫిక్ సిబ్బంది ప్రత్యేక పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశారు. ఫోర్ వీలర్స్‌ను గుట్టపైకి రాకుండా గుట్ట కింద గల ఖాళీ ప్రదేశంలో పార్కింగ్ సౌలభ్యం కల్పించి అక్కడి నుంచి గుట్టపైకి ఉచిత బస్సు సేవలను నిర్వహించారు. వాహనదారుల వలన పాదచారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్ట చర్యలు చేపట్టారు.


## రూ.1,02,68,099లు సమకూరిన ఆదాయం

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తుల తమ మొక్కులను చెల్లించుకున్నారు. కాగా ఆదివారం ఒక్కరోజే స్వామి ఆదాయం రూ.1,02,68,099లు సమకూరినట్లు దేవస్థాన కార్య నిర్వహణాధికారి ఏ.భాస్కరరావు వెల్లడించారు. వివరాలలోకి వెళ్ళగా .. ప్రధాన బుకింగ్ ద్వారా రూ. 21,58,050లు, సుప్రభాతం రూ.22,700, బ్రేక్ దర్శనం రూ.6,81,900లు, వ్రతాల ద్వారా రూ.2,26,400లు, వాహన పూజల ద్వారా రూ.11,300లు, వీఐపీ దర్శనం నిమిత్తం రూ.18,75,000లు, ప్రచార శాఖ ద్వారా రూ.35,550లు, కొండపైకి వాహన ప్రవేశం ద్వారా రూ.9లక్షలు, పాతగుట్టలో రూ.1,21,720లు, కొం డపైకి వాహన ప్రవేశం రూ.9,00,000లు, యాద ఋషి నిలయంలో రూ.3,50,860లు, సువర్ణ పుష్పార్చన నిమిత్తం రూ.2,01,940లు, శివా లయం రూ.15,000లు, పుష్కరిణి ద్వారా రూ.2,100లు, ప్రసాద విక్ర యం రూ.33,32,050లు, కళ్యాణ కట్ట ద్వారా రూ.2,12,500, శాశ్వత పూజలు రూ.30వేలు, ఆలయ పునరుద్ధరణ నిధి రూ.12,000లు, లాకర్స్ రూ.240లు,అన్నదానం నిమిత్తంరూ.78,789లుసమకూరినట్లు తెలియజేశారు.



## భక్తులు సంతృప్తి చెందేలా సేవలు అందించాం : ఈవో ఏ.భాస్కరరావు

భక్తులు సంతృప్తి చెందేలా సేవలందించామని యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. వేసవి సెలవులు, వారాంతపు సెలవులను పురస్కరించుకుని భక్తులు దేవస్థానంకు కాలినడకన, స్వంత వాహనాలు, ఆటోలు, బస్సుల ద్వారా శుక్రవారం రోజున సుమారు 60వేలు, శనివారం రోజు సుమారు 75వేలు, ఆదివారం సుమారు 81 వేలమంది భక్తులు స్వామి వారి దర్శనార్థం వచ్చారని తెలియజేశారు. భక్తుల సౌకర్యార్థం రద్దీకి అనుగుణంగా ముందస్తు అంచనాలతో కొండపైకి సరైన పార్కింగ్ స్థలం లేనందున కొండకిందనే ఫోర్ వీలర్ పార్కింగ్ చేయించి మూడు రోజులలో రోజుకు సుమారు 25 నుంచి 30 బస్సుల చొప్పున ఉచిన బస్సులను ఏర్పాటు చేసి కొండపైకి చేర్చడం జరిగిందన్నారు. కొండపైకి క్యూలైన్ నందు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మంచినీటి సౌకర్యం, టాయిలెట్స్ ఏర్పాటు, మహిళలకు ప్రత్యేక టాయిలెట్స్ ఏర్పాటు, భక్తులకు అనుగుణంగా ఎయిర్ చిల్లర్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శనివరాం సాయంత్రం సమయంలో సఫోకేషన్‌తో క్యూలైన్ నందు బాధపడిన ఇరువురు భక్తులను సమాచారం అందిన వెంటనే స్పందించి క్యూ లైన్ నుంచి బ్యాటరీ వెహికల్ ద్వారా బయటకు తీసుకుని వచ్చి ప్రథమ చికిత్స అందించి, అనంతరం వారిని బ్యాటరీ వెహికల్ ద్వారానే వారిని స్వంత వాహనం వద్దకు పంపడం జరిగిందన్నారు. ఉచిత దర్శనం ద్వారా శ్రీ స్వామి వారిని దర్శించుకునే భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక, బ్రేక్ దర్శనాల టిక్కెట్ల విక్రయం తగ్గించి ఉచిత దర్శనం భక్తులకు ప్రాధాన్యత కల్పిస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరిత గతిన దర్శనం పూర్తయ్యే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. రద్దీ దృష్ట్యా ముందస్తు అంచనాలతో అందరికి సరిపడా ప్రసాదాలను ఎప్పటికప్పుడు తయారు చేయించి విక్రయించడం జరిగిందన్నారు. శుక్రవారం స్వామి వారి ఆదాయం రూ.48.44లక్షలు, శనివారం రూ.62.55లక్షలు, ఆదివారం రూ.1.02 కోట్లు సమకూరిందన్నారు. రాబోయే రోజులలో కూడా భక్తుల రద్దీకు అనుగుణంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అత్యవసర చర్యలు తీసుకొని త్వరితగతిన దర్శనాలు, ప్రసాదాలు, ఇతర సౌకర్యాలు సాధ్యమైనంత వరకు కల్పించటకు కృషి చేస్తూ తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.







# ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

### కేంద్రాలకు తరలిన సిబ్బంది

### అన్ని కేంద్రాల్లో పటిష్ట భద్రత

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావు

**ప్రభాతవార్త, సూర్యాపేట:** శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నికకు సర్వం సిద్ధమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావు అన్నారు. ఆదివారం కలెక్టరేట్‌లో పట్టభద్రుల ఉప ఎన్నిక డిస్ట్రిబ్యూషన్స్ కేంద్రాన్ని జిల్లా ఎస్.పి రాహుల్ హెగ్డే, అదనపు కలెక్టర్లు సి.హెచ్. ప్రియాంక, బి.ఎస్. లత, అదనపు ఎస్.పి నాగేశ్వరరావులతో కలసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందని అలాగే డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో 16 సెక్టార్ అధికారుల ఆధ్వర్యంలో ఎన్నికల సిబ్బందికి ఏర్పాటు చేసిన 71 టేబుల్స్ ద్వారా పోలింగ్ బాక్స్‌లు, ఎన్నికల సామాగ్రి ఎన్నికల సిబ్బందికి అందించడం జరిగిందని తెలిపారు. అదేవిదంగా 71 కేంద్రాల్లో నిరంతరం వెబ్ కాస్టింగ్ చేపట్టామని అన్నారు. సూర్యాపేట డివిజన్‌లోని 31





కేంద్రాల్లో మహిళ ఓటర్లు 17,081, పురుష ఓటర్లు 9,071, కోదాడ డివిజన్‌లోని 22 కేంద్రాల్లో మహిళ ఓటర్లు 8,120, పురుష ఓటర్లు 4065, హుజూర్ నగర్ డివిజన్‌లోని 18 కేంద్రాల్లో 8,975, పురుష ఓటర్లు 4,185 మొత్తం 51,497 మంది ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. ముందుగా ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారని అన్నారు. 29 ప్రాంతాల్లో 71 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు 16 మంది తహశీల్దార్లను సెక్టార్ అధికారులుగా నియమించామని అలాగే 340 మంది సిబ్బందిని ఎన్నికల నిర్వహణకు విధులు కేటాయించామని తెలిపారు. పోలీసు బందోబస్తు నడుమ రూట్ల వారీగా వాహనాల్లో ఎనిననకల సామగ్రితో సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు పంపించడం జరిగిందని అన్నారు. మూడు డివిజన్లలో 22 పోలింగ్ కేంద్రాల్లో 800 మంది ఓటర్లు ఉన్న బోట జెంబో పోలింగ్ బాక్సులు, అలాగే మిగతా చోట పెద్ద పోలింగ్ బాక్సులు వినియోగిస్తున్నామని తెలిపారు. అంతకు ముందు బాక్సులు వినియోగిస్తున్నామని తెలిపారు. అంతకు ముందు కలెక్టరేట్ సమవేశ మందిరంలో సెక్టార్ అధికారులు, పి.ఓ, ఏ.పి.ఓలకు ఎన్నికల విధివిధానాల పై పలు సూచనలు, సలహాలు అందచేసి ఎన్నికలు పారదర్శకంగా జరగాలని, సిబ్బంది అందరూ సమన్వయంతో కలసి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్.పి.సిఈ ఓ అప్పారావు, ఆర్.డి.ఓ వేణుమాధవ్, సూర్యనారాయణ, శ్రీనివాస్, ఎల్.డి.ఎం బాపూజీ, తహశీల్దార్, ఎన్నికల పర్యవేక్షకులు శ్రీనివాసరాజు, ఏ.ఓ సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జటిలమవుతున్న పోడు సమస్య

# చేనుల్లోనే సాగుదారులు మకాం

### ప్లాంటేషన్ పోడుకు శాశ్వత పరిష్కారం కోసం రైతుల నిరీక్షణ

కారేపల్లి, మే 26,, ప్రభాతవార్త :

కారేపల్లి మండలం ఎర్రబోడు సమీపంలో ఊట్కూర్ ఫారెస్టు బీట్ పరిధిలోని పోడు ప్లాంటేషన్ లో పోడుదారులు అటవీ అధికారులకు మధ్య నెలకొన్న పోడు భూముల సమస్య మరింత జటిలంగా మారుతుంది సంవత్సరాలు తరబడి ఈ సమస్య పరిష్కారంలో ఎలాంటి పురోగతి లభించకపోవడంతో బాధిత రైతులు తాము సాగు చేస్తున్న భూమిలోనే నివాసం ఉంటూ తమ నిరసనలను కొనసాగిస్తున్నారు గత నాలుగు సంవత్సరాలుగా ఖరీఫ్ సీజన్ ఆరంభంలో ఈ వివాదం జరుగుతుండటం అటవీ అధికారులు కేసులు పెట్టడం షరా మామూలు అయింది సాగుదారుల సమస్యను కాంగ్రెస్ నేతల ద్వారా సమాచారం తెలుసుకున్న వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హామీతో తాత్కాలిక బ్రేక్ ఇచ్చిన శాశ్వత పరిష్కారం లేకపోతే ఈ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితి కొనసాగుతూనే ఉంటుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి సింగరేణి మండల ఎర్రబాడు మాణిక్యారం ప్రాంతాల్లో పోడు సాగుదారులకు



ప్రత్యామ్నాయ పోడు హామీతో పారెస్టు అధికారులు 2020 సంవత్సరంలో వేసిన ప్లాంటేషన్ వివాదం రగులుతునే ఉంది. లబ్దిదారులు ప్రత్యామ్నాయ పోడు చూపక పోవటంతో తమ పోడు తమకే కావాలంటూ పోడుదారులు ప్లాంటేషన్‌ను ధ్వంసం చేయటంతో పాటు దానిలో సాగుకు చేస్తున్నారు వీరికి సీపిఎం, గిరిజన సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం మద్దతు పలికి దశాల వారిగా అందోళన చేశారు పోడుకు గత ప్రజాప్రతినిధులు పరిష్కారం చూపటంలో అలసత్వం ప్రదర్శించడంతో సాగుదారులు అటవీ సిబ్బంది మధ్య రగడ ప్రారంభమైంది ఫారెస్టు అధికారులు ఇదే అదువుగా పోడుదారులు, నాయకులపై కేసులు పెట్టి బెదింపులకు పాల్పడ్డారు. పోడుపోతే తమ జీవనం పోతుందంటూ కేసులకు నెరవక పోడుదారులు ప్లాంటేషన్ పోడులోనే ఉంటూ సాగు చేస్తున్నారు. ప్లాంటేషన్ పోడు సాగు విషయమై శాంతి భద్రతల సమస్య ఉత్పన్న అవుతుందటంతో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ స్పందించారు ఎన్నికల కోడ్ ముగిసే వరుక పోడాదారులు ఒపిక పట్టాలని, ప్లాంటేషన్ లో సాగు చేయకుండా విరమణ ఇవ్వాలని చర్చల అనంతరం పోడుపై నిర్ణయం తీసుకుందాని పోడుదారులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని సొసైటీ మాజీ ఛైర్మన్ ఈ సాల నాగేశ్వరారవు, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షలు కడియాల సుధాకర్ల పోడుదారులతో చర్చించి వారిని ఒప్పించారు దీంతో పోడు ప్లాంటేషన్లో సాగుకు వారం రోజులు విరమణ ఇస్తున్నట్లు పోడుదారులు తెలిపారు. పోడుదారులపై పెట్టిన అక్రమ కేసులు అధికారులు ఎత్తివేయాలని రైతులు కోరుతున్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ భరోసా

కారేపలి, మే 26, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన కారేపల్లి లో పలు బాధిత కుటుంబాలను టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్లాల్ పరామర్శించి భరోసా కల్పించారు ఆదివారం పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖమ్మం నల్గోండ వరంగల్ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు ఈ నెల 27న జరిగే ఖమ్మం నల్గొండ వరంగల్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. విద్యావంతుడేన రాకేష్ రెడ్డి మొదటి ప్రాధాన్యత





ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను కోరారు అనంతరం కారేపల్లి కేంద్రంలో ఆదర్ల పేరయ్య దశ దినకర్మ కు హాజరై నివాళులర్పించారు హమాలి సంఘ నాయకుడు పెద్దమ్మ బాబు ఇటివల మరణించడంతో కుటుంబ సభ్యులను పరామర్శించారు అదేవిధంగా చీమల దారి సత్యం భార్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా చిత్ర పటానికి నివాళులర్పించి ప్రగఢ సంతాపం తెలిపారు బాధిత కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో హనుమకొండ రమేష్ జడల వెంకటేశ్వర్లు జడ్పిటిసి వాంకుడోత్ జగన్ నాయక్ మైనారిటీ నాయకులు గౌసుద్దీన్ గడ్డం వెంకటేశ్వర్లు డొంకెను రవీందర్ గౌడ్ అడవ పుల్లారావు వికాస్ నాయక్ తోట మల్ల సాయి తాత వెంకటేశ్వర్లు సామేలు పాల్గొన్నారు.

## విద్యార్థులు మౌలిక వసతులున్నాయి.... ప్రభుత్వ కళాశాలలో చేరండి....

### కార్పొరేట్ స్థాయిలో ఉత్తమ ఫలితాలు

### ప్రిన్సిపల్ మీటకోటి సింహాచలం

కారేపలి, మే 26, ప్రభాతవార్త :

కార్పొరేట్ స్థాయికి ధీటుగా ప్రభుత్వ కళాశాలలో మౌలిక వసతులు ఉన్నాయి. ఇంటర్‌లో విద్యార్థులు చేరాలని అత్యుత్తమ ఫలితాలు సాధించడమే మా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రత్యేకత అని కళాశాల ప్రిన్సిపల్ మీటకోటి సింహాచలం అన్నారు. కారేపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ సింహాచలం మాట్లాడుతూ.... 202462025వ సంవత్సరానికి ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్‌లు ప్రారంభమైనవని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్ది వారి కలలను నిజం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. గ్రామీణ విద్యార్థులు కార్పొరేట్ కళాశాలల్లో చేరి అక్కడ స్థాయిని అందుకోలేక చదువును మధ్యలోనే మానివేస్తున్నారని, కార్పొరేట్ మోజులో పడి తల్లిదండ్రులు అప్పులపాలు అవుతున్నారని గుర్తు చేశారు. విద్యార్థుల మేధస్సుకు తగినదీతిలో తమ కళాశాలలో విద్యాబోధన ఉంటుందని తల్లిదండ్రులపై బారం పడకుండా ఉత్తమ ఫలితాలు సాధించే దశలో తమ విద్యాబోధన ఉంటుందని తెలిపారు. తమ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, హెచ్ఈసి, ఒకేషనల్, ఎంపిహెచ్‌డబ్ల్యు, ఏఅండ్టి తదితర కోర్సులు



అడ్మిషన్‌లు అందు బాటులో ఉన్నాయని అన్నారు. తమ కళాశాలలో చదివిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణతో నీట్, ఎంసెట్‌లో మంచి ర్యాంకులు సాధించా రన్నారు. ఉపాధ్యా యులు సొంతంగా తయారు చేసిన స్టడీ మెటీరియల్ అందించి, నిరంతర పర్యవేక్షణతో ఉత్తమ ఫలితాలు సాదించడం మా కళాశాల ప్రత్యేకత అని అన్నారు.

## బెల్ట్ షాపుపై దాడి, కేసు నమోదు

హుజూర్‌నగర్‌టౌన్ మే 26 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని ఎన్‌జివోస్ కాలనీ వద్ద ఉన్న వరలక్ష్మి కూల్ డ్రింక్ షాప్‌లో అక్రమంగా మద్యం నిల్వచేసి అమ్ముతుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జి.ముత్తయ్య ఆదివారం తెలిపారు. కూల్‌డ్రింక్ షాప్ యజమాని యాతం గోవిందరెడ్డి కూల్ డ్రింక్ షాప్‌లో 59 క్వార్టర్ బాటిళ్లు, 69 బీర్ సీసాలు, 90ఎంఎల్ 24 బాటిల్స్ పట్టుకొని యాతం గోవిందరెడ్డిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

## మండలంలో 2794 పట్టభద్రులు

కారేపల్లి, మే 26,, ప్రభాతవార్త :



వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం కు సంబంధించి సోమవారం మండల కేంద్రమైన కారేపల్లి లో ఓటింగుకు ఏర్పాట్లు పూర్తయినట్లు మండల తాసిల్దార్ సంవత్ కుమార్ ఆదివారం తెలిపారు. తాసిల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండలంలో మొత్తం 2794 మంది ఎమ్మెల్సీ ఓటర్లు ఉన్నారని, వారికోసం మూడు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఓటింగ్ ప్రక్రియ ఉదయం 8 గంటల నుండ సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక వస్తు సదుపాయాలు కల్పించామన్నారు.

## మున్సిపల్ కార్మికులకు చీరల పంపిణీ




వైరా, మే26,ప్రభాతవార్త:

లయన్స్‌క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో స్థానిక బాలాజి టవర్స్ నందు జరిగిన కార్యక్రమంలో మున్సిపాలిటీ కార్మికులకు, మహిళలకు క్లబ్ సభ్యులు మిట్టపల్లి శ్రీనివాసరావు, మంజుల దంపతులు పెళ్లిరోజును పురస్కరించుకొని చీరలు పంపిణీ చేయడం చాలా అభినందనీయమని క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, సంక శ్రీనివాసరావు, మిట్టపల్లి శ్రీనివాసరావు, మంజుల, మిట్టపల్లి దిలీప్, భవ్య, కిరణ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



మహబూబాబాద్,మే26,ప్రభాతవార్త

మున్సి పాలిటి పరిధిలోని శ్రీరామకృష్ణ విద్యాల యంలో 1989-90 విద్యా సంవత్సరానికి చెందిన 10వ తరగతి బ్యాచ్ ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. 34ఏళ్ల తర్వాత కలుసుకోవ డంతో ఒకరికొకరు పలకరించుకున్నారు. యెగక్షేమాలు తెలుసుకున్నారు. పాఠశాలలో నాడు జరిగిన జ్ఞాపకాలను నెమరువేసుకొని సంతోషంగా గడిపారు. అనంతరం ఆనాడు విద్యాబుద్దులు నేర్పిన ఉపాద్యాయులు వెంకటేశ్వర్లు, నాగేశ్వర్‌రావు, మహేందర్, రాజేశ్వర్‌రావు, కనకయ్యలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బోనగిరి ప్రసాద్, రోలకంటి ప్రకాశ్‌రెడ్డి, శ్రీనివాస్, నాగరాజు, రవి, నాగేశ్వర్‌రావు, యాద శ్రీనివాస్, వెంకటసుబ్బయ్య, భాగ్యలక్ష్మి, వినీలరాణి, నిత, లలిత, అనురాధ, రాజకుమారి పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలకు చేరిన ఎన్నికల సామగ్రి

**కేంద్రాల వద్ద సౌకర్యాలు ఏర్పాటు**

**పోలింగ్ బూత్‌ల వద్ద 144సెక్షన్**




సత్తుపల్లి, మే 26, ప్రభాతవార్త: ఖమ్మం, వరంగల్, నల్గొండ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నిక సోమవారం జరుగుతుండటంతో సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా 23పోలింగ్‌బూత్‌లకు ఆదివారం సాయంత్రం ఎన్నికల సామాగ్రితో పాటు ఎన్నికల సిబ్బంది చేరుకున్నారు. ఖమ్మంఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ కాలేజి నుండి ఎన్నికల సామాగ్రిని సిబ్బందిని నియోజకవర్గ ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి కల్లూరు ఆర్డీవో ఎల్.రాజేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆరు మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లకు ప్రత్యేక బస్సుల ద్వారా పోలీసుల ఎస్కార్ట్‌తో చేర్చారు. బ్యాలెట్ పేపర్ ద్వారా జరుగుతున్న ఈ ఎమ్మెల్సీ ఎన్నికకు నియోజకవర్గాల సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండల కేంద్రాల్లో 23పోలింగ్‌బూత్‌లను ఏర్పాటు చేశారు. ఈ పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణకు ముగ్గురు తహాశీలార్దలను సర్కారు అధికారులుగా నియమించి ఒక్కొక్కరికి మూడు రూమ్‌లు కేటాయించారు. సత్తుపల్లి తహాశీల్దారు యోగేశ్వరరావుకు సత్తుపల్లిలోని 10 పోలింగ్ బూత్‌లు కేటాయించగా కల్లూరు తహాశీల్దారు సాంబశివుడుకు మూడు రూమ్‌లు, తల్లాడ తహాశీల్దార్ కె.రవికిమూడు రూమ్‌లు కేటాయించారు. బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రి, పోలింగ్ సిబ్బందిని పది బూత్‌లకు రెండు బస్సులు నియోజకవర్గానికి ఆరు బస్సులు కేటాయించగా ఖమ్మంనుండి ఈ బస్సులు నేరుగా పోలింగ్ కేంద్రాలకు కల్లూరు ఆర్డీవో ఎల్.రాజేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో పోలీస్ ఎస్కార్ట్‌తో ఆదివారం సాయంత్రానికి చేరుకున్నాయి. సోమవారంఉదయం8.00గంటల నుండిసాయంత్రం 4.00గంటల వరకు జరిగే పోలింగ్‌కు పట్టభద్రులు తమ ఆధార్‌కార్డుతో వచ్చి ఓట్లు వేయాలని ఆయన కోరారు. పోలింగ్ అనంతరం పోలింగ్ బాక్సులను ఖమ్మం తరలించనున్నారు.

# పెద్దల సభలో పాగా వేసేదెవరో

**నేడే 12 జిల్లాల పట్టభద్రుల ఓటర్ల తీర్పు -605కేంద్రాల్లో 4లక్షల61వేలమంది ఓటర్లు**

సత్తుపల్లి, మే 26, ప్రభాతవార్త: నెల రోజులపాటు విరామం లేకుండా తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలనికలుకు కంకణం కట్టుకోవాలని పట్టభద్రులైన ఓటర్లను ప్రధాన రాజకీయ పార్టీల నేతలు ప్రసన్నం చేసుకోవడం జరిగింది. అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి 5 నెలల్లోనే ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలుచేశామని తమ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించి పెద్దల సభకు పంపితే ఇంకా గ్రామాల్లో మరిన్ని కార్యక్రమాలు చేస్తామని పట్టభద్రులైన ఓటర్లకు హామీలిచ్చారు. అలాగే ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు ఈ ఎమ్మెల్సీ ఎన్నిక గతంలో నాలుగు సార్లు మమ్మల్నే గెలిపించారని ఈ సారి కూడా విద్యావేత్త అయినా రాకేష్‌రెడ్డిని గెలిపించాలని పట్టభద్రులైన ఓటర్లను ప్రసన్నం చేసుకోవడం జరిగింది. బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించితే నిరుద్యోగుల సమస్యలు పరిష్కరిస్తానని ఆ పార్టీ నేతలు విస్తృతంగా పట్టభద్రులైన ఓటర్లకు వివరించారు. అభ్యర్థుల గెలుపు కోసం పై పార్టీకి చెందిన వారు విస్తృతంగా ప్రచారం చేసి నానా తంటాలు పడ్డారు. సోమవారం జరుగుతున్న ఖమ్మం, నల్గొండ, వరంగల్ జరుగుతున్న పట్టభద్రుల ఎన్నికల్లో 12జిల్లాలోని 74 నియోజకవర్గాల నుండి 4లక్షల 61వేల 806 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. వీరందరి మండల కేంద్రాల్లో 605 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. అన్నిపోలింగ్ బూత్‌లలో లైవ్ వెబ్‌కాస్ట్ ఏర్పాటు చేయగా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. గౌరవ పెద్దల సభకు ఎన్నికయ్యే అభ్యర్థి 12 జిల్లాలో 74 నియోజకవర్గాలకు విస్తరించిఉన్న ఈ పదవికి తలపడుతున్న ప్రధాన అభ్యర్థి అయిన కాంగ్రెస్ నుండి తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ నుండి రాకేష్‌రెడ్డి, బీజేపి నుండి ప్రేమేందర్‌రెడ్డిలల్లో ఎవరికి పట్టభద్రులైన ఓటర్లు పట్టం కట్టనున్నారో నేడు తీర్పు ఇవ్వనున్నారు.

**- 12 జిల్లాలో 4లక్షల 61వేల పట్టభద్రులు ఓటర్లు -**







సోమవారం జరగనున్న ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎన్నిక 12 జిల్లాలోని 74 అసెంబ్లీనియోజకవర్గాలతో విస్తరించి 4లక్షల61వేల మంది ఓటర్లు కలిగి ఉన్నారు. 605 పోలింగ్ కేంద్రాల్లో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు జిల్లాల వారీగా పట్టభద్రుల ఓటర్ల వివరాలు ఇలా ఉన్నాయి.

ఖమ్మం జిల్లాలో మొత్తం ఓటర్లు 83,879 మంది పట్టభద్రులు కాగా వీరిలో పురుషులు 50,676 కాగా మహిళలు 33,199మంది ఉన్నారు. భద్రాద్రి జిల్లాలో మొత్తం ఓటర్లు 40,106 కాగా వీరిలో పురుషులు 22,590కాగా, మహిళలు 10,616 మంది ఉన్నారు. నల్గొండ జిల్లాలో 80871 పట్టభద్రులు కాగా పురుషులు 51,560 మంది, మహిళలు 29,311మంది ఉన్నారు. సూర్యాపేట జిల్లాలో పట్టభద్రులు 51497మంది ఓటర్లు కాగా వీరిలో పురుషులు 34,176 మంది, మహిళలు 17,321 మంది ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో పట్టభద్రులు 34,080 మందికాగా వీరిలో పురుషులు 20,838 మంది, మహిళలు 13,242 మంది ఉన్నారు. వరంగల్ జిల్లాలో మొత్తం 43,812 మంది కాగా వీరిలో పురుషులు 27,038మంది, మహిళలు 16,774 మంది ఉన్నారు. హన్మకొండ జిల్లాలో మొత్తం 43,729 మంది కాగా వీరిలో పురుషులు 25,739మంది కాగా మహిళలు 17,990 మంది ఉన్నారు. సిద్దిపేట జిల్లాలో మొత్తం 4,679 మంది కాగా వీరిలో పురుషులు 3122 మంది, మహిళలు 1557 మంది ఉన్నారు. జనగాం జిల్లాలో మొత్తం 23,419మంది ఓటర్లు కాగా వీరిలో పురుషులు 14,915 మంది, మహిళలు 8503 మంది ఉన్నారు. మహబూబాబాద్ జిల్లాలో 34,933 మంది కాగా వీరిలో పురుషులు 22,948 మంది, మహిళలు 11,985మంది ఉన్నారు. ములుగు జిల్లాలో 10,290 మంది ఓటర్లు కాగా వీరిలో పురుషులు 6587 మంది, మహిళలు 3712 మంది ఉన్నారు. భూపాలపల్లి జిల్లాలో 12,535 మంది కాగా వీరిలో పురుషులు 8000 మంది, మహిళలు 4535 మంది ఉన్నారు. పై జిల్లాకు చెందిన పట్టభద్రులైన ఓటర్లు తమ ఓటు ద్వారా పెద్దల సభకు వెళ్లే అభ్యర్థికి తీర్పు ఇవ్వనున్నారు.

## ఎక్సైజ్ దాడులు, రెండు కేసులు నమోదు

హుజూర్‌నగర్‌టౌన్ మే 26 ప్రభాతవార్త: హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మఠంపల్లి మండలం కొత్తదొనబండతండాకు చెందిన బాణోతు రంగ, బాణోతు సోముడు అనే వ్యక్తులు రెండు ద్విచక్ర వాహనాలపై 10 లీటర్ల నాటుసారా, 100 కేజీల బెల్లం బస్తాను తరలిస్తుండగా ఎక్సైజ్ అధికారులు ఆదివారం పట్టుకొని రెండు బైక్‌లను సీజ్ చేసి కేసు నమోదు చేశారు. అలాగే హుజూర్‌నగర్ పట్టణంలో వై.వరలక్ష్మి బెల్ట్ షాప్‌లో 45 లీటర్ల మద్యం సీసాలు ఉండగా విశ్వసనీయ సమాచారం మేరకు దాడిచేసి మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సిఐ జిన్నె నాగార్జునరెడ్డి తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ జగన్‌మోహన్‌రెడ్డి, సిబ్బంది నాగరాజు, రవికుమార్, గోపిరెడ్డి, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## ఎమ్మెల్యే మట్టా రాగమయి పరామర్శలు



కల్లూరు, మే 26, ప్రభాతవార్త: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కల్లూరు మండలం, లింగాల గ్రామంలో మునిగంటి సత్యం కుమారుడు మునిగంటి ఆంజనేయులును ఆదివారం ఎమ్మెల్యే మట్టా రాగమయి పరామర్శించారు. అలాగే మోకాళ్ళ ఆపరేషన్ చేయించుకున్న గ్రామ పెద్ద ఒడిశా వెంకటేశ్వర్లును ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పసుమర్తి చందర్‌రావు, ఏనుగు సత్యంబాబు, వెంకటేశ్వరరావు, గ్రామ పెద్దలు, నాయకులు, పట్టణ, మండల, లింగాల గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపి ఎన్నికల విస్తృత ప్రచారం



తల్లాడ, మే 26, ప్రభాతవార్త: ఖమ్మం, వరంగల్, నల్గొండ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో తల్లాడ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ విద్యావేత్త, అన్ని అంశాలపై పూర్తి అవగాహన ఉన్న రాకేష్‌రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నారుగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు మారెళ్ళ దేవేందర్, నాయకులు కోవెల కృష్ణయ్య, షేక్ జాని, షేక్ ఫకీర్, వినుకొండ బాబు, కటుకూరి బాబు, నరసింహారావు, నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ మాజీ ఎంపిపి రాము మృతి

తల్లాడ, మే 26, ప్రభాతవార్త: తల్లాడ మాజీ ఎంపిపి కాంపల్లి రాము (42) ఆదివారం మృతి చెందారు. ఇంటి ఆవరణలో బావి ఉండగా దానికి విద్యుత్ మోటార్ మరమ్మత్తులు రావడంతో ఆయనే స్వయంగా చేస్తుండగా విద్యుత్‌షాక్‌కు గురై బావిలో పడి మృతిచెందారు. 2006 నుండి 2011 వరకు తల్లాడ ఎంపిపిగా టిడిపి నుండి విజయం సాధించారు. అయితే ఎంతో సౌమ్యుడిగా పేరున్న రాము మరణంతో స్వగ్రామం తల్లాడ పంచాయితీ శివారు నారాయణపురంలో విషాదం నెలకొంది. రాముకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఈ ఏడాదిలోనే ఎంపిపిగా పనిచేసిన చల్లా రంగయ్య, వారం రోజుల క్రితం తొలి ఎంపిపి రాయల శేషగిరిరావు, ఆదివారం రాము మృతిచెందడంతో మండల పరిషత్ సిబ్బంది కూడా విషాదంలో ఉన్నారు.



# ఆర్‌టిసి బస్టాండ్ 'లీజ్' స్థలాలను స్వాధీనం కోసం ప్రభుత్వం సిద్ధం

### -నేలకొండపల్లి ఆర్‌టిసి బస్టాండ్ 'లీజు' స్థలం స్వాధీనం -గేట్లకు తాళ్ళాలు, సీజ్ వేసిన ఆర్‌టిసి అధికారులు

నేలకొండపల్లి, మే 26 (ప్రభాతవార్త):

గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి టిడిపి ప్రభుత్వం ప్రయివేట్ వ్యక్తులకు 'లీజు'లకు ఇచ్చిన ఆర్‌టిసి బస్టాండ్ స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలకు సిద్ధమైంది. దీంట్లో భాగంగానే రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధి లోని నేలకొండపల్లి మండల కేంద్రం లోని ఆర్‌టిసి బస్టాండ్‌ను తిరిగి పునరుద్ధరించే చర్యలలో భాగంగా 'లీజు' గడువు ముగిసిన స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ లోని ప్రయివేట్ ఫంక్షన్‌హాల్ స్థలంను ఖమ్మం టిఎస్‌ఆర్‌టిసి అధికారులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. సదరు హాంక్షన్‌హాల్ లోకి ఎటువంటి అనుమతి లేకుండా ఇతరులు ఎవ్వరు లోనికి ప్రవేశించకుండా సదరు ఆర్‌టిసి అధికారులు 'గేట్ల'కు తాళ్ళాలు వేసి 'సీజ్' చేసారు. గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఆర్‌టిసి బస్టాండ్ స్థలాలను ప్రయిట్ వ్యక్తులకు 'లీజు'కు ఇచ్చే ప్రక్రియలో భాగంగా నేలకొండపల్లి గ్రామంలో ప్రజలకు, ప్రయాణికులకు ఉపయోగపడే స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ స్థలంను ప్రయివేట్ వ్యక్తులకు 10ఏళ్ళ పాటు అంటే 2013 మే 6వతేదీ నుంచి 2023 మే 5వతేదీ వరకు సంభందిత ఆర్‌టిసి అధికారులు అప్పట్లో



'లీజు'కు ఇచ్చారు. ఇందుకు కొన్ని షరతులు కూడా విధించారు. అయినా, సదరు ప్రయివేట్ వ్యక్తులు ఏమాత్రం పాటించిన దాఖలాలు లేవనే ఆరోపణలు విన్పిస్తోన్నాయి. ఆర్‌టిసి బస్టాండ్ స్థలంను పొందిన లీజుదారుడు లైసెన్స్ ఫీజు నెలకు రూ.5వేలు చొప్పున లీజు కాలం నుంచి 3ఏళ్ళ పాటు చెల్లిస్తూ , ఆతర్వాత 4ఏళ్ళ వరకు 10శాతం, ఆతర్వాత 5వ ఏడాదికి 15శాతం, 6వ ఏడాదికి 15శాతం, 7వ సంవత్సరం నుంచి 10వ సంవత్సరం వరకు 25 శాత ం లీజు ఫీజు పెంచే విధంగా నిర్ణయించినట్లు సంభందిత ఆర్‌టిసి వర్గాలు తెలిపాయి. అయితే, సదరు టిఎస్‌ఆర్‌టిసి కార్పోరేషన్‌కు లీజుదారుడు చెల్లింపులు జరపకపోగా, బకాయిలు ఉన్నట్లు తెల్సింది. అంతేకాక, నేలకొండపల్లి గ్రామ పంచాయతీకి కూడా ఫంక్షన్‌హాల్ పన్నుల బకాయిలు ఉన్నట్లు సమాచారం. సదరు లీజుదారుడు తిరిగి బస్టాండ్ స్థలంను లీజుకు తీసుకోవాలని చేసిన అనేక ప్రయత్నాలు తీవ్రంగా బెడిసికొట్టాయని గ్రామంలో ప్రజలు చర్చించుకుంటున్నారు. నేలకొండపల్లి మండలం కేంద్రంలో ప్రజల అవసరాల కోసం స్థానిక ప్రముఖుడు ఒకరు ఔదార్యంతో గత కొన్నేళ్ళ క్రితం దానంగా ఇచ్చిన స్థలంలో గతంలోని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్‌సిటిసి బస్టాండ్ నిర్మిస్తే ఆతర్వాత అధికారం లోకి వచ్చిన అప్పటి టిడిపి ప్రభుత్వం అట్టి స్థలంను లీజు పేరిట ప్రయివేట్ వ్యక్తులకు అప్పగించడం పట్ల స్థానికులు, వివిధ గ్రామాల ప్రజలు అనేక విధాలుగా పోరాటాలు, ఉద్యమాలు చేపట్టారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత పలుమార్లు వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, ప్రయాణికులు రాష్ట్ర మంత్రులకు, స్థానిక శాసనసభ్యుడికి, టిఎస్‌ఆర్‌టిసి ఎండి సజ్జనార్‌కు పలు దఫాలుగా ఫిర్యాదులు చేసారు. ఎట్టకేలకు నేలకొండపల్లి లోని ఆర్‌టిసి బస్టాండ్‌లోని ప్రయివేట్ వ్యక్తుల ఆధీనం లోని ఫంక్షన్‌హాల్ స్థలంను సదరు ఆర్‌టిసి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీంతో నేలకొండపల్లి లోని వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేసున్నారు. బస్టాండ్ స్థలంలోని ప్రయివేట్ లీజుదారుడి కట్టడాలను వెంటనే తొలగించి ప్రయాణికుల సౌకర్యాలు, అవసరాల ఏర్పాటు కోసం బస్టాండ్ స్థలంలో తగిన ఏర్పాట్లు చేయాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# బౌద్ధ క్షేత్రాల అభివృద్ధి పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం

### -బౌద్ధ బిక్షువు శ్రీసిద్ద రాకిత వెల్లడి

నేలకొండపల్లి, మే 26 (ప్రభాతవార్త):

బౌద్ధ క్షేత్రాల అభివృద్ధి పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బౌద్ధ బిక్షువు శ్రీసిద్ద రాకిత వెల్లడించారు. బుద్ధ జయంతి వారోత్సవాలలో భాగంగా నేలకొండపల్లి లోని బౌద్ధస్తూపం వద్ద ఆదివారం బౌద్ధ బిక్షువు శ్రీసిద్ద రాకిత ఆధ్వర్యంలో బుద్ధ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుద్ధుని ప్రతిమ వద్ద ఆయన ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేసారు. ఈ సందర్భంగా శ్రీసిద్ద రాకిత మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక వనరులను పెంచుకోవడానికి మాత్రమే పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేస్తున్నాయని, బౌద్ధ ఆధ్యాత్మిక క్షేత్రాలను పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని బౌద్ధ క్షేత్రాలను ఒక సర్క్యూట్‌గా ఏర్పాటు చేసి, నాగార్జునసాగర్‌ను కేంద్రంగా చేసుకుని బౌద్ధ క్షేత్రాలను అభివృద్ధి చేయాలని ఆయన చెప్పారు. అనేక బౌద్ధ క్షేత్రాలు ఆలనా,పాలనా లేకుండా ఉన్నాయని ఆయన ఆవేదన చెందారు. అట్టి బౌద్ధ క్షేత్రాలను ప్రభుత్వం అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు. ప్రతి బౌద్ధ క్షేత్రంలో ధ్యాన శిక్షణ కేంద్రాలను ప్రారంభించాలని ఆయన చెప్పారు. బౌద్ధ క్షేత్రాల వద్ద పర్యాటకులకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఆయన చెప్పారు. ధ్యానం మాత్రమే మనసును మాలిన్యాల నుంచి



దూరం చేస్తుందని ఆయన చెప్పారు. గౌతమ బుద్ధుడు భోదించిన పంచశీల అష్టాంగ మార్గాల ద్వారా మంచి భావాలు కలుగుతాయని ఆయన చెప్పారు. ధ్యానం ద్వారా బౌద్ధంను త్వరితగతిన వ్యాప్తి చెందించవచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రీన్‌వే సొసైటీ అధ్యక్షుడు, బౌద్ధ ఉపాసకులు రవికుమార్, బుద్దిస్టులు జానకిరామ్, వెంకటేష్, నవీన్, వినయ్, కోటి, రేణు, వెంకటేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

### న్యాయం చేయాలంటూ

# ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలు దీక్ష



చెన్నారావుపేట, మే 26, (ప్రభాతవార్త)

ప్రేమించిన వ్యక్తి తనను మోసం చేస్తున్నాడంటూ యువతి ప్రియుడి ఇంటి ముందు దీక్ష చేపట్టిన సంఘటన మండల కేంద్రం చెన్నారావుపేటలో ఆదివారం నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన రుచిత అన్వేష్ అనే యువతియువకులు సమీపనివాసాల వారన్నారు. వీరిద్దరు సుమారు 8 సంవత్సరాల నుండి కలిసి ఉండి ప్రేమించుకున్నారన్నారు. కాగా పెళ్లి విషయంలో యువకుడిపై అనుమానం రావడంతో పదిరోజుల క్రితం పోలీస్టేషన్‌కు వెళ్లారన్నారు. బంధువులు పెద్దల సమక్షంలో ఒప్పందం కుదుర్చుకొని ఈ నెల 26న వివాహం చేసుకోవాల్సి ఉందన్నారు. అలాంటిది జరగకపోవడంతో మరోసారి యువతి వారి కుటుంబ సభ్యులు బంధువులు పోలీస్టేషన్‌ను ఆశ్రయించారన్నారు. మరోసారి పోలీసులు పెద్దమనుషుల సమక్షంలో ఇరువురిని పిలిచి మాట్లాడిన ఫలితం లేకుండా పోయిందన్నారు. దీంతో ప్రేమించిన యువకుడు తనను మోసం చేస్తున్నాడంటూ న్యాయం చేయాలంటూ యువతి వారి ఇంటిముందు బైఠాయించింది. ఇందుకు స్థానిక మహిళలు సైతం అక్కడికి చేరుకొని యువతికి న్యాయం చేయాలని అండగా నిలిచారు. కాగా ఇరువురికి పెళ్లి చేసేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని మరో మూడు నెలలు ఆగాలంటున్నామని యువకుడి తల్లిదండ్రులు పేర్కొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

# మండలంలో 4 పోలింగ్ బూత్‌లు-3,081 మంది ఓటర్‌లు

నేలకొండపల్లి, మే 26 (ప్రభాతవార్త):



ఈ నెల 27వ తారీఖున జరుగనున్న నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంకు జరుగనున్న ఎన్నికలకు సంభందించి నేలకొండపల్లి మండల కేంద్రంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు నేలకొండపల్లి ఎంపిడివో యం.యర్రయ్య ఆదివారం విలేకరు లకు వెల్లడించారు. ఈ ఎన్నికలలో నేలకొండపల్లి మండలంలోని 3,081 మంది పట్టభద్రులు ఓటర్‌లుగా నమోదై ఉన్నారని ఆయన చెప్పారు. ఇందులో మహిళలు 1,114 మంది, పురుషులు 1,977 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని ఆయన చెప్పారు. ఈ ఓటర్ల కోసం మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్ నందు 4 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. పోలింగ్ బూత్ రూమ్ నెంబర్-1 నందు మహిళలు, పురుషులు 930 మంది, పోలింగ్ బూత్ రూమ్ నెంబర్-2 నందు మహిళలు, పురుషులు 719 మంది, పోలింగ్ బూత్ రూమ్ నెంబర్-3 నందు 727 మంది, పోలింగ్ బూత్ రూమ్ నెంబర్-4 నందు 705 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని ఆయన తెలిపారు.

# బాత్‌రూమ్ స్లాబ్ కూలి ఇద్దరు వర్కర్‌లకు గాయాలు





నేలకొండపల్లి, మే 26 (ప్రభాతవార్త):

బోదులబండ గ్రామం నందు ఆదివారం ఒక ఇంటి బాత్‌రూమ్ నిర్మాణం చేసేందుకు సెంట్రింగ్ వేసి సిమెంట్ స్లాబ్ పోసే క్రమంలో సదరు సిమెంట్ స్లాబ్ ప్రమాదవశాత్తు కూలి క్రింద పడటంతో ఇద్దరు వర్కర్‌లకు తీవ్రంగా గాయాలైనాయి. గాయపడిన వర్కర్‌లలో షేక్.దస్తగిరి, షేక్.పాషా ఉన్నారు. గాయపడిన ఇరువురిని 108 అంబులెన్స్ వాహనంలో నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించి వైద్యచికిత్సలు జరిపారు.

## తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

### డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

కామేపల్లి, మే 26 (ప్రభాతవార్త):

ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పట్టభద్రులను ఆదివారం కోరారు.నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు.నిరుద్యోగులకు రాబోయే కాలంలో అత్యధిక ఉద్యోగ నోటిఫికేషన్‌లు రాబోతున్నాయని, అదే విధంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించి ప్రమోషన్‌లు, బదిలీలు, స్పౌజు బదిలీలు, 317 జీవో, కానిస్టేబుల్, పోలీస్ డిపార్ట్‌మెంట్ సంబంధించిన సమస్యలన్నీ కూడా సాధ్యమైనంత త్వరలో పరిష్కారం అవుతాయని తెలిపారు.సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పట్టభద్రులందరూ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

# పోలింగ్ కేంద్రాలకు తరలిన ఎన్నికల బాక్సులు

## నేటి ఉదయం 8.00గంటల నుండి సాయంత్రం 4.00గంటల వరకు ఎన్నికలు

## డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**ఖమ్మం, మే 26, ప్రభాతవార్త:**

ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పోలింగ్ విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నికను పురస్కరించుకొని ఆదివారం స్థానిక ఎస్ఆర్అండ్బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ సిబ్బంది స్వీకరిస్తున్న పోలింగ్ మెటీరియల్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తి పోలింగ్ సామాగ్రితో పోలింగ్ కేంద్రాలకు చేరుకొని ఆదివారం రాత్రి పోలింగ్ కేంద్రాలలోనే బస చేయాలని, సోమవారం నాటి పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. ఉదయం 8.00గంటల నుండి సాయంత్రం 4.00గంటల వరకు పట్టభద్రుల ఉప ఎన్నిక పోలింగ్ జరుగుతుందని ఆయన తెలిపారు. ఉదయం 7.30గంటల కల్లా పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో జంబో బాక్సుల సీలింగ్ ప్రక్రియ చేపట్టాలన్నారు. జంబో బాక్సు ఖాళీగా ఉన్నట్లు చూపించి, అడ్రస్ ట్యాగ్ చేయాలని, బాక్స్ మూతపెట్టి 2తాళాలు వేసి స్టిక్కర్ చేయాలని ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రంలో 800ఓట్ల కంటే ఎక్కువ ఓట్లు ఉంటే, 2 ఓటింగ్ కంపార్టుమెంట్లు ఏర్పాటు చేసుకోవాలని ఆయన తెలిపారు. బాక్సుల



సీలింగ్పై పూర్తి అవగాహన కల్గి ఉండాలన్నారు. ఓటు సీక్రెసికి విఘాతం కల్గకూడదని ఆయన తెలిపారు. బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సులతో ఎన్నికల నిర్వహణ కావున జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి ఓటర్ని ఫ్రిస్కింగ్ చేసి, తనిఖీల పిదప అనుమతించాలని ఆయన అన్నారు. జిల్లాలో 118 పోలింగ్ కేంద్రాలు, 40లోకేషన్లలో ఏర్పాటు చేశామన్నారు. 50676 మంది పురుష, 33199 మంది మహిళలు, 4గురు ట్రాన్సజెండర్లు మొత్తం 83879 మంది పట్టభద్రులు తమ ఓటును వినియోగించుకోనున్నారని ఆయన తెలిపారు. రిజర్వ్తో కలుపుకుని 129 బ్యాలెట్ బాక్సులు ఎన్నికలకు సిద్ధం చేసినట్లు 142మంది పివోలు, 142 మంది ఏపీవోలు, 284 మంది ఓపివోలు పోలింగ్ విధులకు నియమించినట్లు 15 సెక్టార్లు ఏర్పాటు చేసి 15మంది సెక్టార్ అధికారులు నియామకం చేసినట్లు ఆయన అన్నారు. పోలింగ్ పిదప ఎస్ఆర్అండ్బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రానికి బ్యాలెట్ బాక్సులు వస్తాయని, అక్కడి నుండి కౌంటింగ్ వరకు నల్గొండకు ఆర్టీసి డిజిటి వాహనాల్లో ఎస్కార్ట్ పోలీస్ బందోబస్తుతో చేరుకుంటాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు





కలెక్టర్ డి.మధుసూదన్నాయక్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి, ఆర్డీవోలు జి.గణేష్, ఎల్.రాజేందర్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు కె.శ్రీరామ్, మదన్గోపాల్, ఏవో అరుణ, ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, తహశీల్దార్లు అధికారులు తదితరులు ఉన్నారు.

# పోలింగ్ను సమర్ధవంతంగా నిర్వహించాలి

## కలెక్టర్ ప్రియాంక ఆల

**కొత్తగూడెం కలెక్టరేట్, మే26 - ప్రభాతవార్త:**

శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నిక పోలింగ్ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల పోలింగ్ సిబ్బందికి సూచించారు. నేడు (సోమవారం) నిర్వహించే వరంగల్ - ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నికకు సంబంధించిన పోలింగ్ సామాగ్రిని పంపిణి చేయడానికి ఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ను కలెక్టర్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు పోలింగ్ నిర్వహణకు అవసరమైన సామాగ్రిని చెక్లిస్ట్ ఆధారంగా సరిచూసుకోవాలన్నారు. ఎటువంటి పొరపాట్లకు అవకాశం లేకుండా పోలింగ్ను నిర్వహించాలని, ఎటువంటి సమస్యలు తలెత్తిన తక్షణమే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని తరలించడానికి సిద్ధం చేసిన వాహనాలకు అమర్చిన ట్రాకింగ్ పరికరాలను పరిశీలించారు. సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా పర్యవేక్షణ చేయాలని పోలీసులకు సూచించారు. వర్షం పడే అవకాశాలున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బ్యాలెట్ పెట్టెల రవాణాలకు పటిష్ట భద్రతను కల్పించాలన్నారు. పోలింగ్ అనంతరం రిసెప్షన్ కూడా ఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ



కళాశాలలోనే ఉంటుందని గుర్తుచేశారు. ఇప్పటి వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా 252మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. ఓటుహక్కును కలిగిన వారు ఎమ్మెల్సీ ఎన్నికలో వారి ఓటుహక్కును వినియోగించుకొవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ కాశయ్య, ఆర్డీవోలు మధు, దామోదర్రావు, తహసిల్దార్ పుల్లయ్య, డిటీ అంజద్పాషా, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ దారా ప్రసాద్, రంగాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

**- నేడే ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉప ఎన్నికః**

వరంగల్ - ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నిక నిర్వహణకు జిల్లా యంత్రాంగం సన్నద్ధమైంది. సోమవారం ఉదయం 8 నుంచి 4గంటల వరకు పోలింగ్ను నిర్వహించనున్నారు. జిల్లా వ్యాప్తంగా



40,106మంది పట్టభద్రులు ఓటుహక్కును కలిగి ఉన్నారు. వీరిలో పురుష ఓటర్లు 22,590, మహిళా ఓటర్లు 17,156 ఉన్నారు. వీరంతా తమ ఓటుహక్కును వినియోగించుకోడానికి జిల్లావ్యాప్తంగా 55 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ను సజావుగా నిర్వహించడానికి 55 పీవోలు 55 ఏపీవోలు 110 ఓపీవోలతో పాటు అదనంగా 62మంది సిబ్బందిని కేటాయించినట్లు కలెక్టర్ ప్రకటించారు.



రోడ్డుకు అడ్డంగా నరికి పడేసిన చెట్లు

# మావోయిస్టుల ఆటవిక చర్యలతో తీవ్రంగా నష్టపోతున్న సామాన్య ప్రజలు

## - జిల్లా ఎస్పీ రోహిత్రాజు

**కొత్తగూడెం క్రైం, మే 26 - ప్రభాతవార్త:**



తెలంగాణ - ఛత్తీస్గఢ్ సరిహద్దు గ్రామమైన భీమారం సమీప అటవీ ప్రాంతంలో నిషేదిత మావోయిస్టు పార్టీకి చెందిన మిలీషియ అమర్చిన టూబిట్రాప్స్ వల్ల ఇద్దరు ఆదివాసీ మహిళల రెండు కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారు చివరకు బ్రతికి బయటపడానడరు. నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీ మిలీషియా చేస్తున్న ఆటవిక చర్యల వల్ల అమాయకపు ఆదివాసీ ప్రజల ఆస్తులకు, ప్రాణాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని జిల్లా ఎస్పీ రోహిత్రాజు అన్నారు ఇటీవల కాలంలో పూసుగుప్ప అటవీ ప్రాంతంలో నిషేదిత మావోయిస్టులు అమర్చిన టూబీట్రాప్స్ వల్ల సామాన్య ఆదివాసి ప్రజలకు చెందిన మూడు ఆవులు, రెండు కుక్కలు మరణించడం జరిగిందన్నారు. నిషేదిత సీపీఐ మావోయిస్టులు దురాలోచనలతో ఏర్పాటు చేస్తున్న టూబీట్రాప్స్, ఐఈడీల వల్ల ఆయా అటవీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసీలు భయభ్రాంతులకు గురవుతున్నారు. అదే విధంగా పూసుగుప్ప, ఉంజుపల్లి గ్రామాల మధ్య శనివారం రహదారికి అడ్డంగా చెట్లను నరికి పడేసి ఆదివాసీ ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగించారు. ఒకవైపు ప్రభుత్వాలు ఆదివాసీ ప్రజలకు వైద్యం, విద్య, రవాణా లాంటి అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేస్తూ వారిని అభివృద్ధి చేస్తుంటే మరోవైపు మావోయిస్టులు మిలీషియా చేత దుశ్చర్యలకు పాల్పడుతూ ఆదివాసీ ప్రజలను ఆటవిక జీవితానికే పరిమితం చేస్తున్నారు. ఇలాంటి చర్యల వల్ల మావోయిస్టుల ఆలోచనా సరళి పురోగమిస్తుందా.? తిరోగమిస్తుందా.? ఆలోచించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. మావోయిస్టు పార్టీకి చెందిన మిలీషియా వల్ల ఆదివాసీ ప్రజలకు నష్టమే తప్ప ఎలాంటి లాభం లేదని ప్రజలు గ్రహించాలని, నిషేదిత మావోయిస్టు పార్టీ నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా పోలీసుల ఆద్వర్యంలో చేపట్టిన ఆపరేషన్ చేయూత కార్యక్రమానికి ఆకర్షితులై ఈ ఏడాది జనవరి నెల నుంచి ఇప్పటి వరకు 15 మంది మావోయిస్టులు లొంగిపోవడం జరిగింది. ఇందులో నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు డిప్యూటీ కమాండర్లు, ముగ్గురు ఏరియా కమిటీ సభ్యులు, ఐదుగురు దళ సభ్యులు, ఐదుగురు మిలీషియా సభ్యులు లొంగిపోవడం జరిగింది. వారికి ప్రభుత్వం తరపున అందాల్సిన అన్ని రకాల ప్రతిఫాలను అందించడం జరుగుతుంది.

# డాక్టర్ చలమాల హైమావత్ గౌడ్కు ఘన సన్మానం

**ఖమ్మం కల్చరల్, మే 26, ప్రభాతవార్త:**



భారత రాజ్యాంగం పొందుపర్చిన మానవ హక్కుల పరిరక్షణ సాధనకై అవిశ్రాంతంగా కృషి చేస్తూ 11వేల కుటుంబాలను కౌన్సిలింగ్ 36 జాతీయ ఆవార్డులు అందుకున్న మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి జాతీయ చైర్పర్సన్ డాక్టర్ చలమాల హైమావతిగౌడ్ను తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సంపెట వెంకటేశ్వర్లు గౌడ్ ఖమ్మంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈసన్మాన కార్యక్రమంలో సినీ డైరెక్టర్ మొగిలి నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు డాక్టర్ తోటకూర అంజమ్మ పాల్గొన్నారు.